


వార్తాప్రభ
RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States




సంపుటి : 23 | సంచిక : 198 | ది. 10-10-2024 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దుర్గమ్మను వేడుకున్నా..

**శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి దుర్గమ్మకు చీరసారె సమర్పించిన సీఎం**

**● గతం కంటే మిన్నగా భక్తులకు సౌకర్యాలు కల్పించాం ● ప్రభుత్వం చేసిన ఏర్పాట్లపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు ● ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**





**అమరావతి,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** 'తెలుగు రాష్ట్రాలు, దేశంలో ఉన్న దుర్గాదేవి భక్తులకు దసరా శుభాకాంక్షలు. అత్యంత విశిష్టమైన అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం రోజున కనకదుర్గ అమ్మవారిని దర్శించుకోవడం నా అదృష్టం. దుర్గమ్మపై భక్తిభావం, విశ్వాసంతో రోజూ లక్షలాది మంది భక్తులు వచ్చి దర్శించుకుంటు న్నారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగ చేసుకుంటాం. రాబోయే రోజుల్లో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెళ్లేలా దీవించాలని అమ్మవారిని ప్రార్థించా' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కనకదుర్గ అమ్మవారికి చీరసారె సమర్పించి దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సీఎం మాట్లాడుతూ....తిరుమల శ్రీవారి తరువాత రెండో అతిపెద్ద దేవాలయం విజయవాడ కనకదుర్గమ్మ. దుర్గమ్మను తలచుకున్నా, పూజ చేసినా విజయానికి ఢోకా ఉండదనేది భక్తుల నమ్మకం. దేవాలయాల్లో పవిత్రతను, ఆధ్యాత్మిక స్ఫూర్తిని పెంచే బాధ్యత అందరిపైనా ఉంది. వినూత్నంగా ఈ ఏడాది సేవా కమిటీ సభ్యులను నియమించి భక్తులకు సేవలు అందించేలా చేశాం. దేవాలయాలకు వచ్చే ప్రతి వ్యక్తి నమ్మకంతో వస్తే జీవితం సార్థకం అవుతుంది' అని అన్నారు.

**సౌకర్యాలపై భక్తుల సంతృప్తి..** 'పాలక మండలి సభ్యులను అభినందిస్తున్నా. నవ రాత్రులు ప్రారంభం నుంచి నేటి దాకా 5,85,651 మంది భక్తులు దర్శించుకున్నారు. నేడు 67,936 మంది భక్తులు దుర్గమ్మను దర్శించుకున్నారు. భక్తుల కోసం వారం రోజుల్లో 6,96,396 లడ్లు తయారు చేశారు. అన్నప్రసాదం 1.07 లక్షల మందికి పంపిణీ చేశారు. 12.55 లక్షల నీళ్ల ప్యాకెట్లు, 75 వేల పాల ప్యాకెట్లు, 1.23 లక్షల మజ్జిగ ప్యాకెట్లు భక్తులకు అందించారు. గతం కంటే ఈ సారి ఏర్పాట్లు బాగా చేశారు. ప్రభుత్వం చేసిన ఏర్పాట్లపై ప్రజలు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సామాన్య భక్తులకు ఎక్కువ సమయం కేటాయించాం. ప్రతి రోజూ భక్తుల నుంచి అభిప్రాయం కూడా తీసుకున్నాం. దుర్గమ్మ తల్లి దయతో ఈ యేడాది పుష్కలంగా వర్షాలు కురిశాయి. రాబోయే రోజుల్లోనూ వర్షాలు పుష్కలంగా కురిసి, అమరావతి, పోలవరం పనులు వేగంగా జరగాలని కోరుకున్నా. అమ్మవారి అనుగ్రహంతో పేదరికం లేని సమాజం రావాలని వేడుకున్నా. నేడు మూలా నక్షత్రం సందర్భంగా ఉచిత దర్శనంతో పాటు ఒక లడ్డూను ఉచితంగా భక్తులకు అందించాం. రాబోయే రోజుల్లో ఆలయాలకు ఆదాయం, వీఐపీల కంటే పేదల ప్రజలే ధ్యేయంగా భక్తుల మనోభావాలకు అనుగుణంగా పాలకమండలి నిర్ణయాలు ఉంటాయి. దేవాలయాల సాంప్రదాయాలు, చట్టాలను, ఆనవాయితీలను గౌరవిస్తాం. ప్రతి దేవాలయానికి మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తాం.' అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై..

## ఏకసభ్య కమిషన్ నివేదిక వచ్చాకే నూతన నోటిఫికేషన్లు....

**● కమిషన్ రిపోర్ట్ సమర్పణకు గడువు 60 రోజులు ● 60 రోజుల్లో బీసీ సామాజిక, ఆర్థిక కుల సర్వే పూర్తి చేయాలి... ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...**



**హైదరాబాద్,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా ఎస్సీ కులాల వర్గీకరణ అమలుకు ఏక సభ్య కమిషన్ నియామకం వెంటనే చేపట్టడంతో పాటు 60 రోజుల్లోనే కమిషన్ నివేదిక సమర్పించేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏకసభ్య కమిషన్ నివేదిక సమర్పించిన అనంతరం దానికి అనుగుణంగా రాష్ట్రంలో నూతన నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు, బీసీ సామాజిక, ఆర్థిక కుల సర్వేపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణపై తమకు అందిన వినతులు, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల్లో వర్గీకరణ అమలవుతున్న తీరు, హర్యానాలో తీసుకుంటున్న చర్యలను ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన మంత్రివర్గ ఉప సంఘంలోని సభ్యులైన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనరసింహ, శ్రీధర్‌బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్ సమావేశంలో వివరించారు. ఎటువంటి న్యాయపరమైన ఇబ్బందులు ఎదురవకుండా హైకోర్టు మాజీ న్యాయమూర్తితో కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ కమిషన్ 60 రోజుల్లో నివేదిక సమర్పించాలని గడువు నిర్దేశించారు. ఎస్సీ జనాభా లెక్కలకు సంబంధించి 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించారు. ఏక సభ్య కమిషన్‌కు అవసరమైన సమాచారాన్ని అన్ని విభాగాల నుంచి అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎస్‌ను ఆదేశించారు. రాష్ట్రంలో వర్గీకరణ అమలు, కులాల రీగ్రూపింగ్‌కు సంబంధించి ఇప్పటికే మంత్రివర్గ ఉప సంఘానికి అందిన వినతులపైనా సమావేశంలో విశ్లేషించారు. వాటన్నింటిని ఏక సభ్య కమిషన్‌కు అందజేయాలని నిర్ణయించారు. ఏక సభ్య కమిషన్ క్షేత్ర స్థాయి నుంచి విజ్ఞప్తులు, ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా ఉమ్మడి పది జిల్లాల్లో ఒక్కో రోజు పర్యటించేందుకు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**తక్షణమే రంగంలోకి దిగండి....** తెలంగాణలో బీసీ సామాజిక, ఆర్థిక, కుల సర్వే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. బీసీ సామాజిక, ఆర్థిక కుల సర్వేపై బిహార్, కర్ణాటకతో పాటు పలు రాష్ట్రాలు అను- సరించిన విధానాలను అధికారులు వివరించారు. బీసీ సామాజిక, ఆర్థిక కుల సర్వే చేపట్టేందుకు అవసరమైన యంత్రాంగం తమ వద్ద లేనందున, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ఓ నిర్ణయం తీసుకోవాలని బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. బీసీ కమిషన్ ఛైర్మన్ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రణాళిక విభాగాన్ని అందుకు కేటాయిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. బీసీ కమిషన్‌కు.. రాష్ట్ర ప్రణాళిక విభాగానికి సమన్వయకర్తగా ఓ సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని సీఎం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. 60 రోజుల్లోనే సామాజిక, ఆర్థిక సర్వే పూర్తి చేయాలని డిసెంబరు 9లోపే నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సర్వే పూర్తయితే వెంటనే స్థానిక సంస్థలు ఎన్నికలకు వెళ్లొచ్చని సీఎం అన్నారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, న్యాయ శాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతి, ముఖ్యమంత్రి కార్యదర్శులు మాణిక్ రాజ్, షానవాజ్ ఖాసీం, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితం అనేది పరిశ్రమల బాధ్యత

**● పర్యావరణాన్ని రక్షించుకోవడానికి సమష్టిగా ముందుకు కదలాలి ● ఎన్జీవోలు, నిపుణుల సూచనలు తీసుకుంటాం ● కాలుష్యరహిత పరిశ్రమలకు ప్రోత్సాహం ● విజయవాడలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వర్క్ షాపు ప్రారంభించి, ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి పవన్ కళ్యాణ్**






**విజయవాడ,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** 'పర్యావరణ హితం అనేది పరిశ్రమల బాధ్యత కావాలి. అభివృద్ధిలో భాగమయ్యే పరిశ్రమలు భావి తరాలకు చక్కటి పర్యావరణం అందించడం కూడా తమ బాధ్యతగా గుర్తించాల'ని ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కావాలి.. అభివృద్ధి అవసరం అయిన నేటి తరుణంలో పరిశ్రమలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదే సమయంలో సాధ్యమైనంతగా కాలుష్య రహిత పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. విజయ వాడలోని ఓ హోటల్ లో బుధవారం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఎన్జీవోలు, నిపుణులు, ఇతర శాఖల అధికారులతో నిర్వహించిన వర్క్ షాపును పవన్ కళ్యాణ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "భావి తరాలకు భవిష్యత్తు లేకుండా చేసే అభివృద్ధి సరికాదు. కాలుష్య నియంత్రణ మండలి అనగానే పరిశ్రమలకు వ్యతిరేకం అనే భావన సరికాదు. ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణాన్ని కాపాడుకోవడం, అభివృద్ధిపథంలో ముందుకు సాగడం అనేవి రెండూ కీలకమైనవే. దీనికి తగిన మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉంది. నిపుణులు దీనిపై దృష్టి పెట్టాలి. విశాఖపట్నంలో కాలుష్యం విషయంలో కాని, ఇతర ప్రాంతాల్లో తీవ్రమవుతున్న కాలుష్యం విషయంలో శాశ్వతమైన పరిష్కారం, అందరూ ఆమోదించేలా విధానం తీసుకురావల్సిన అవసరం ఉంది. పరిశ్రమల్లో

- 8లో

# పంట నష్టానికి పరిహారం నిధులు విడుదల

**● 79,216 మంది రైతులకు చెందిన 79,574 ఎకరాల పంట నష్టానికి 79.57 కోట్ల నిధులు విడుదల**

**● రైతుల అకౌంట్లకే నేరుగా జమా చేసేటట్టు ఏర్పాట్లు**



**హైదరాబాద్,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 6 వరకు కురిసిన భారీ నుండి అతిభారీ వర్షాల వలన రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లాలలో 79,574 ఎకరాలలో పంటనష్టం సంభవించినట్లు అధికారులు నిర్ధారించగా, దానికి సంబంధి ంచి గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాలతో కేవలం నెల రోజుల వ్యవధిలోనే పంటనష్టపో యిన రైతులకు పరిహారం కింద రూ. 79.57 కోట్ల నిధులు విడుదలయ్యాయని వ్యవసా యశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. అత్యధికంగా పంటనష్టం ఖమ్మం జిల్లాలో (28,407 ఎకరాలు), తరు వాత మహబూబాబాద్ (14,669), సూర్యా పేట (9,828 ఎకరాలు) సంభవించినట్లు మిగతా 22 జిల్లాలకు సంబంధించి అత్యల్పంగా 19 ఎకరాల నుండి 3,288 ఎకరాల వరకు పంటనష్టం జరిగినట్లు వ్యవసాయశాఖ అధికారులు నిర్ధారించారు. పంటనష్ట పరిహారం ఎకరానికి 10 వేల చొప్పున నేరుగా రైతు ఖాతాలలోనే జమ అయ్యేటట్లు అధికారులు ఏర్పాటు చేసినట్టు మంత్రి తెలిపారు.

# బీసీల సంక్షేమానికి, విద్యార్థుల భవితకు కూటమి ప్రభుత్వం పెద్దపీట..

**● మెగా డీఎస్సీపై సీఎం చంద్రబాబు.. డీఎస్సీ కోచింగ్ సెంటర్లపై తాను తొలి సంతకాలు ● చదువుతో పాటు ఆటపాటల్లో కూడా చిన్నారులు రాణించాలి ● పిల్లలకు అండగా తాము ఉన్నామన్న భరోసా తల్లిదండ్రులు కల్పించాలి ● రాష్ట్రంలో 107 బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లు.. స్టడీ సర్కిళ్ల ద్వారా ప్రత్యేక శిక్షణ ● జ్యోతిబా & సావిత్రిబాయి పూలే పేరుతో ప్రతిభా పురస్కారాలు ఇవ్వడం సంతోషకరం ● రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్. సవిత**





**అమరావతి, అక్టోబరు 9 (వార్తాప్రభ) :** ఎన్డీయే ప్రభుత్వా నికి బీసీలే బ్యాక్ బోన్ గా నిలుస్తున్నారని, అందుకే బీసీల సంక్షేమంతో పాటు విద్యార్థుల భవితకు సైతం కూటమి ప్రభు త్వం పెద్ద పీట వేస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనే త మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత అన్నారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయ బీసీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర సచివాల యంలో జ్యోతిబా & సావిత్రిబా యి పూలే ప్రతిభా పురస్కార్ అవా ర్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ము ఖ్యఅతిథిగా మంత్రి సవిత హాజర య్యారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. బీసీల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం చంద్ర బాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

**బీసీలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు.....** బీసీలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్రానికి కూడా నివేదించడం జరుగుతుంది. అలాగే రాష్ట్రంలో పేదరికంలో ఉన్న బీసీల అభ్యున్నతి కోసం సమగ్ర ప్రణాళికల తయారీకి ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. 2014-2019 తమ ప్రభుత్వ హయాంలో ఆదరణ, విదేశీవిద్య, నిరుద్యోగ భృతి వంటి ఎన్నో పథకాలను అమలు చేసి బీసీలకు ఆర్థిక, సామాజిక భరోసా కల్పనకు కృషి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 107 బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లు ఉంటే వాటిలో 105 బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లను మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పాలనలో ఏర్పాటు చేయడం జరిగింది.

**జ్యోతిబా & సావిత్రిబాయి పూలే ప్రతిభా పురస్కారాలు....** ఏపీ సచివాలయ బీసీ ఉద్యోగుల పిల్లలకు జ్యోతిబా & సావిత్రిబాయి పూలే పేరుతో ప్రతిభా పురస్కారాలు అందించడం చాలా సంతోషంగా ఉంది. శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేస్తే.. రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టగానే తాను బీసీ కోచింగ్ సెంటర్లపై

- 2లో

# వైద్య రంగానికి సాయం అందించేందుకు నీతి అయోగ్ సానుకూల స్పందన

**● కడప జిల్లాలోని కాశీనాయన క్షేత్రం అభివృద్ధికి ఎదురవుతున్న సమస్యల్ని పరిష్కరించేందుకు కేంద్ర మంత్రి అంగీకారం ● అవిభక్త అనంతపురం జిల్లాలో మైనారిటీల అభివృద్ధికి ప్రతిపాదనల్ని పంపించమన్న కేంద్రం ● రాష్ట్రానికి రానున్న నీతి అయోగ్ సభ్యుడు, కేంద్ర మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి ● ఫలించిన మంత్రి సత్యకుమార్ చర్చలు**



**అమరావతి,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో రెండు, మూడు దశల్లో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాలలకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌ను అవసరాల మేరకు అందించడానికి నీతి అయోగ్ సానుకూలంగా స్పందించింది. ఈ విషయంలో రాష్ట్ర వైద్య ,ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం నాడు ఢిల్లీలో నీతి అయోగ్ సభ్యులు డాక్టర్ కె.వినోద్ పాల్‌తో చర్చలు జరపగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే ప్రతిపాదనల్ని సానుకూలంగా పరిశీలిస్తామని డాక్టర్ పాల్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని జిల్లా ఆసుపత్రులను మరింత పటిష్టం చేయడానికి మంత్రి సాయం కోరగా, నీతి అయోగ్ సభ్యుడు సానుకూలమైన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో రెండు, మూడు దశల్లో 12 కొత్త వైద్య విద్యా కళాశాలలు నిర్మించాల్సి ఉండగా, అందులో పాడేరు, పిడుగురాళ్ల కళాశాలల నిర్మాణం కేంద్రం సాయంతో జరుగుతోంది. కొత్త వైద్య కళాశాలలను ఒక్కోదానిని దాదాపు రూ. 500 కోట్ల ఖర్చుతో నిర్మించాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. నిర్మాణ ఖర్చుతో పాటు ఒక్కో కళాశాల నిర్వహణకు ఏడాదికి దాదాపు రూ. 200 కోట్ల ఖర్చవుతుందని అంచనా. మొత్తం 17 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటును 2021లో ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన గత రాష్ట్ర ప్రభుత్వం, వాటి నిర్మాణంలో మాత్రం పూర్తి నిర్లక్ష్యం వహించింది. రాష్ట్ర వాటాగా ఇవ్వాల్సిన నిధుల్ని కూడా సరిగా విడుదల చేయకుండా కేంద్రంతో పాటు నాబార్డు ఇచ్చిన నిధుల్ని కూడా పెద్ద మొత్తంలో గత ప్రభు త్వం దారిమళ్లించడంతో ఈ కళాశాలల నిర్మాణ ంలో భారీగా ఆలస్యం జరిగింది. ఈ నేపథ్యంలో అన్య మార్గాల ద్వారా కొత్త కళాశాలల నిర్మాణా న్ని చేపట్టాలని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తోంది. సుదూర, జిల్లా స్థాయిలో ఈ కళా శాలల నిర్మాణాన్ని చేపట్టాల్సి ఉన్నందున కేంద్రం నుంచి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కోసం మంత్రి సత్యకుమార్ యాదవ్ నీతి అయోగ్‌తో చర్చించారు. దీంతో పాటు రాష్ట్రంలోని జిల్లా ఆసుపత్రులలో క్రిటికల్ కేర్ బ్లాకుల్ని అభివృద్ధి చేయడానికి అవసరమయ్యే సాయంపై కూడా మంత్రి చర్చించారు. ప్రమాదాలు, ట్రామా కేర్ కేసులు ఎక్కువ అవుతున్నందున ఈ సేవల్ని పటిష్టం చేయాల్సి ఉందని మంత్రి వివరించారు. రాష్ట్రంలో 15 యాస్పిరేషనల్ బ్లాకుల్లో వివిధ రంగాల అభివృద్ధికి కేంద్రం సాయం అందిస్తుంది. ఇందులో భాగంగా ఆయా బ్లాకుల్లో వైద్య సేవల

- 8లో

**వార్తాప్రభ - పంచాంగం**

**9-10-2024 మంగళవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం,
వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం.
ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : షష్ఠి ప. 12.15 వరకు
నక్షత్రం : మూల తె. 5.15 వరకు
వర్జ్యం : ప.12.38 నుండి 2.19 వరకు
రా.3.35 నుండి 5.15 వరకు
దుర్ముహూర్తం : ప. 11.26 నుండి 12.13 వరకు
రాహుకాలం : మ.11.50 నుండి 1.18 వరకు
మంచి సమయం : ఉ.6.30 నుండి 8.40 వరకు
సూర్యోదయం : 5.55 కి
సూర్యాస్తమయం : 5.45 కి

# బీసీల సంక్షేమానికి, విద్యార్థుల భవితకు కూటమి ప్రభుత్వం పెద్దపీట..

**● మెగా డీఎస్సీపై సీఎం చంద్రబాబు.. డీఎస్సీ కోచింగ్ సెంటర్లపై తాను తొలి సంతకాలు ● చదువుతో పాటు ఆటపాటల్లో కూడా చిన్నారులు రాణించాలి ● రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్. సవిత**

(మొదటిపేజీ తరువాయి)

తొలి సంతకం చేయడం జరిగిందన్నారు. సివిల్స్, బ్యాంక్ కోచింగ్ సెంటర్లు కూడా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. ఉమ్మడి జిల్లాల్లో బీసీ భవన్‌లు ఏర్పాటు చేస్తున్నాం. మార్కుల విషయంలో పిల్లలపై తల్లిదండ్రులు ఒత్తిడి తీసుకురాకుండా.. చదువుతో పాటు ఆటపాటల్లో కూడా రాణించేలా చర్యలు తీసుకోవాలి. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై మన పిల్లలు ప్రాతినిధ్యం వహించే స్థాయికి చేరేలా తీర్చిదిద్దాలి. ఈరోజు అవార్డు గ్రహీతలు, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇస్తున్న రూ.3 వేల ఆర్థిక ప్రోత్సాహానికి అదనంగా తాను మరో రూ.వెయ్యి అందిస్తున్నానని మంత్రి ఎస్. సవిత వెల్లడించారు. అనంతరం.. టెన్త్, ఇంటర్ లో విశేష ప్రతిభ కనబర్చిన చిన్నారులకు జ్యోతిబా & సావిత్రిబాయి పూలే ప్రతిభా పురస్కారాలను మంత్రి సవిత చేతులమీదుగా స్వయంగా అందజేశారు. అవార్డుతో పాటు మెమెంటో, రూ.4వేల నగదు, మెరిట్ సర్టిఫికెట్ లను విద్యార్థులకు అందించారు. తల్లిదండ్రులు, చిన్నారులతో కలిసి ఫొటోలు దిగి వారిని మరింత ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సచివాలయ బీసీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు బజార్లో తక్కువ ధరకే వంట నూనె అమ్మకం..



**చల్లపల్లి/అవనిగడ్డ,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** రైతు బజార్ల ద్వారా తక్కువ ధరకే బియ్యం, కందిపప్పు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అదే క్రమంలో వంటనూనెను అందుబాటులో ఉంచడం హర్షణీయమని చల్లపల్లి ఎంపిపి కోట విజయ రాధిక పేర్కొన్నారు. చల్లపల్లి లోని రైతు బజార్లో పామాయిల్ మరియు సన్ ఫ్లవర్ ఆయిల్ (ఫ్రీడమ్)లను తక్కువధరకు విక్రయించే కేంద్రాన్ని ఎంపిపి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దిగువ మధ్య తరగతి ప్రజలకు అండగా వుంటూ పలు అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నదని తెలిపారు. పిడియస్ డిటి శ్రీనివాస్ మాట్లాడుతూ, పామాయిల్ ప్యాకెట్ 114 రూపాయలకు, సన్ ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్ 124 రూపాయలకు రైతు బజార్లో విక్రయిస్తున్నట్లు తెలియజేశారు. బహిరంగ మార్కెట్ ధర కంటే ప్యాకెట్ కు పది రూపాయలు తక్కువకు రైతు బజార్ కౌంటర్ లో విక్రయించడంతో కొనుగోలు చేసేందుకు వినియోగదారులు ఎగబడ్డారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, జిల్లా అగ్రిట్రేడ్ మార్కెటింగ్ అధికారి ఎల్. నిత్యానందం, ఆర్ఐ ఘంటశాల కృష్ణ మోహన్, రైతు బజార్ ఎస్టేట్ అధికారి ఎల్. బలిచక్రవర్తి, వీఆర్వోలు ఆంజనేయులు, ఆమలేశ్వరరావు, పెనుమూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విశిష్ట విద్యా సేవా పురస్కారం అందుకున్న శ్రీ సిద్ధార్థ అధినేత




**విస్సన్నపేట,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పబ్లిక్ స్కూల్ ను ఏర్పాటు చేసి ఇంగ్లీష్ మీడియం విద్యకు 35 ఏళ్ల నాడే తొలి బీజం వేసిన శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత మేడా మోహనరావు రాష్ట్ర విశిష్ట విద్య సేవా పురస్కారాన్ని అందుకోవటం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డెమోక్రటిక్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం (అక్టోబర్ 5) సందర్భంగా ఆయన పురస్కారం పొందారు. దేశ విదేశాలలో ఎందరు ఎందరో ప్రొఫెసర్లు, సాఫ్ట్వేర్లు, డాక్టర్లు, ఇంజనీర్లుగా పలు రంగాలలో విశిష్టత కలిగిన నిష్ణాతులు సేవలందిస్తున్నారని అంతేగాక ఒకే సంవత్సరంలో 10వ తరగతి చదివిన 18 మంది విద్యార్థులు అమెరికాలో 100 కిలోమీటర్ల సర్కిల్ లో ఇష్టంగా తమ ప్రతిభ పాటవాలతో కొనుగోలు చేసిన సొంత భవనాలలో ఉండటం కోసమేరుపుగా చెప్పుకోవచ్చు. విస్సన్నపేట పరిసర ప్రాంతాలకు కేరళ టీచర్ల ద్వారా విద్యను బోధించేందుకు అంకురార్పణ చేసిన తొలి రికగ్నైజ్డ్ విద్యాసంస్థ శ్రీ సిద్ధార్థ విద్యా సంస్థ కావడం అంతే కాకుండా కేజీ నుండి పీజీ వరకు టెక్నికల్ నాట్ టెక్నికల్ ఫార్మసీ బిఈడి టిటిసి వంటి కోర్సులను విస్సన్నపేట తీసుకు వచ్చేందుకు తొలి విత్తనం నాటింది శ్రీ సిద్ధార్థ అధినేత బేడా మోహనరావు అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని చెప్పవచ్చు అని సర్వత్ర అనుకుంటున్నారు. రాష్ట్ర విశిష్ట విద్యా సేవా పురస్కారం పొందిన ఆయనను రాజకీయ నాయకులు విద్యాసంస్థల అధినేతలు స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు పలువురు వ్యాపారస్తులు అభినందించారు.

# కిడ్నీ బాధితుడుసుభానీకి రూ.27వేల ఆర్థిక సహాయం



**చల్లపల్లి/అవనిగడ్డ,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** రెండు కిడ్నీలు పాడైపోయి డయాలసిస్ చేయించుకుంటున్న బాధితుడు సుభానీకి చల్లపల్లి రాజా వారి కళాశాలకు చెందిన 1993-94 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు తమవంతు సాయంగా 27వేల రూపాయల నగదును సుభానీకి అందించారు. ఉప్పాల గణపతి, ఉప్పాల రవికృష్ణ (చిన్ని), బెల్లంకొండ పోతురాజు, షేక్ సుభానీ, జంపాన కోటేశ్వరరావు, జెహెచ్.ఎస్.హేమ శంకరప్రసాద్, ముజీబ్, బెజవాడ బుజ్జి రావెళ్ల రవికిరణ్, కొల్లి ఫణి తదితరులు సాయం అందించిన వారిలో ఉన్నారు. దాతలు స్పందించి నిరుపేద కుటుంబానికి చెందిన సుభానీని ఆదుకునేందుకు చొరవ చూపాలని పూర్వ విద్యార్థులు విజ్ఞప్తి చేశారు.

# అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేసిన కోగంటి బాబు



**కంచికచర్ల,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** శ్రీ వరసిద్ధి వినాయక సేవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా దసరా నవరాత్రి ఉత్సవాలు బుధవారం శివాలయం సెంటర్ నందు నిర్వహించారు అమ్మవారికి ప్రీతి పాత్ర మైన మూలా నక్షత్రం సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు మెంబర్ దామినేని భాస్కర్ కోగంటి నాని పరిటాల శివకుమార్ గణపనేని సాంబశివరావు డాక్టర్ పసుపులేటి వీరస్వామి గోగినేని శ్రీను ఘనపనేని సునీల్ కుమార్ యనమదల శర్వాన్ తదితరుల తో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు ఆచరించారు.

# నిబంధనలకు అనుగుణంగా భవనాలు నిర్మించుకోవాలి

**● తాగునీటి సరఫరా ప్రాంతాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్**



**నందిగామ, అక్టోబరు 9 (వార్తాప్రభ) :** పట్టణానికి సరఫరా చేయు ప్రధాన రక్షిత మంచి నీటి సరఫరా కేంద్రాన్ని మునిసిపల్ కమీషనర్ ఇ.వి. రమణ బాబు బుధవారం పరిశీలించారు. వార్డులలో పంపిణీ అవుతున్న మంచినీటి సరఫరా చేసే సమయాలను అడిగి తెలుసుకొని, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భముగా జనరేటర్ రూమ్ ను పరిశీలించి, వాటర్ ట్యాంక్ లో నీటిని తీసుకొని స్వయముగా క్లోరిన్ టెస్ట్ నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పట్టణములో నూతనముగా చేపట్టుచున్న నిర్మాణములను మునిసిపల్ కమీషనర్ పరిశీలించి అనుమతి పొందిన ప్లాన్ కు అనుగుణముగా నిర్మించవలసినదిగా సూచనలు జారీ చేసారు. అంతేకాకుండా పురపాలక సంఘం అనుమతి లేకుండా భవన నిర్మాణాలు చేపట్టరాదని, అట్లు నిర్మించుచున్న భవనములపై పురపాలక చట్టం -1965నందలి నియమ నిబంధనలకు లోబడి చట్ట ప్రకారము తగు చర్యలు తీసుకొనడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమములో టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ ప్రసాద్ మరియు సచివాలయ ప్లానింగ్ సెక్రటరీ లు పాల్గొన్నారు.

# గోఖలే మరణం టిడిపికి తీరని లోటు

# నివాళులు అర్పించిన గద్దె అనురాధ



**పెడన,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** టీడీపీ నాయకుడు మాజీ జెడ్పిటిసి గోపాలకృష్ణ గోఖలే మరణం టీడీపీ కి ??తీరనిలోటు అని జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్ గద్దె అనురాధ అన్నారు. మాజీ జెడ్పిటిసి చిలుకోటి గోపాలకృష్ణ గోకలే ఇటీవల మరణించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన స్వగ్రామం చిట్టి గూడూరు గ్రామానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను అనురాధ తో పాటు ఆయనతో పాటు జడ్పిటిసిలుగా పని చేసిన ఇతర టిడిపి నాయకులు పరామర్శించారు. మూడు వందలకు పైగా కులాంతర వివాహాలు చేసి ఆయన సమాజ సేవకునిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఎంపీటీసీగా జడ్పిటిసి గా ఆయన ప్రజలకు తనవంతు సేవలు అందించారని తెలిపారు. ఈ సందర్భంగాగోఖలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు లంకె నారాయణ ప్రసాద్ కొల్లూరి వెంకటేశ్వరరావు పైడిపాముల కృష్ణకుమారి ఒడుగు తులసి రావు దాసరి కరుణ జ్యోతి వాసు రెడ్డి రామకృష్ణ ప్రసాద్ దిరిశాల వెంకటకృష్ణారావు కే వెంకటేశ్వరరావు మాజీ ఎంపీపీకాసగాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# పల్నాడులో "చిట్టి చిట్టి కమలాలు"సోమన్న పుస్తకావిష్కరణ





**కర్నూలు,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త ,బాలబంధు గద్వాల సోమన్న రచించిన 56వ పుస్తకం "చిట్టి చిట్టి కమలాలు" పుస్తకావిష్కరణ కార్యక్రమం నాథ సాహితీ పరిషత్ ఆధ్వర్యంలో,శ్రీ స్వర్ణ చిన రామిరెడ్డి నిర్వహణలో, శాఖా గ్రంథాలయం,నరసరావుపేట, పల్నాడు జిల్లాలో డా?? చదలవాడ అరవిందబాబు ,శాసన సభ్యులు, నరసరావుపేట వారి చేతుల మీద ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పుస్తక సమీక్షలు రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. చేరెడ్డి మస్తాన్ రెడ్డి,విశిష్ట అతిథులు రిటైర్డ్ లెక్చరర్ డా.పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి,ఇంచార్జి ప్రిన్సిపాల్ డా.కాకాని సుధాకర్,అశ్లీలత ప్రతిఘటన వేదిక అధ్యక్షులు ఈదర గోపిచంద్ పాల్గొన్నారు. అనంతరం ఈ పుస్తకాన్ని అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ స్వర్ణ చిన రాంరెడ్డి కి అంకితమివ్వడం విశేషం. అనతి కాల వ్యవధిలో 56 పుస్తకాలు ముద్రించిన గద్వాల సోమన్నను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోడెల శ్రీను మాస్టర్,ఈపూరి వెంకతరెడ్డి,పమ్మి వెంకటరెడ్డి షేక్ బాజీ, కృష్ణయ్య,యజ్ఞ వల్ల్య శర్మ, కపిలవాయి విజయకుమార్,గ్రంథాలయాధికారి యడ్లపాటి రాధ,పాత్రికేయులు మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా సిహెచ్.సుధాకర్






**మైలవరం,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** సిపియం పార్టీ మైలవరం మండల కార్యదర్శిగా సిహెచ్.సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఆ పార్టీ మైలవరం 8 వ మండల మహాసభ బుధవారం జరిగింది. ముందుగా పార్టీ సీనియర్ నాయకులు వజ్రాల వెంకట రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రావుల సుబ్బారావు, సిహెచ్ సుధాకర్ ల అధ్యక్షతన మహాసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపియం పార్టీ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి వి కృష్ణ మాట్లాడుతూ ప్రజల సమస్య లను తెలుసుకున్న వాడే నిజమైన కమ్యూనిస్టు అని, పేదల పక్షాన ఉంటూ పెత్తందారులపై పోరాటం చేసేది కమ్యూనిస్టులే అన్నారు. కులం, మతం , ప్రాంతం,భేదాలతో సంబంధం లేని మానవ సంబంధాలు బలపడేలా పనిచేయటమే సిపియం లక్ష్యమన్నారు. నేటి రాజకీయాల్లో అత్యంత భిన్నమైన పార్టీ సిపియం అని పేర్కొన్నారు. కార్మిక, కర్షక,విద్యార్థి,ఉద్యోగ ఉపాధ్యాయ అందరి పక్షాన మా పోరాటం ఉంటుంద ని తెలిపారు. అనంతరం మైలవరం మండలం నూతన కమిటీని ఎన్నుకు న్నారు. మండల కమిటీ ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ సుధాకర్, సభ్యులు గా వజ్రాల వెంకటరెడ్డి, రావూరి రమేష్, సంధిపాము ఇస్సాక్, రావుల సుబ్బారా వు, గురజాల రామారావు లను మహాసభ లో ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి వి ఆంజనే యులు,ఎన్ సి హెచ్ శ్రీనివాస్ ప్రసంగిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాపా దేవేంద్రనాథ్, సిహెచ్.సుబ్బారెడ్డి, జెట్టి వెంకటేశ్వరరావు,లంక వెంకటేశ్వర రావు,వజ్రాల ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి రూపంలో అమ్మవారు



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వీరవల్లి షిరిడి సాయిబాబా ఆలయంలో నిర్వహిస్తున్న పూజలలో అమ్మవారు సరస్వతి దేవిరూపంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ముందుగా షిరిడి సాయిబాబావారికి పంచామృత అభిషేకం అష్టోత్తరం నిర్వహించిరు. అనంతరం అమ్మవారికి గోపి నామాలతో కుంకుమార్చన 108 కలువ పువ్వులతో పూజ నిర్వహించి 150 మంది పిల్లలకు పుస్తకాలు పెన్నులు అందజేసి విచ్చేసిన భక్తులకు అర్చకుడు శ్రీనివాసచార్యప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ పూజలలో కోడేబోయినబాబి, రావి ఈశ్వర్, మాచినేనివెంకట బాలకృష్ణారావు, లంక హేమంత్, లంక శ్రీలక్ష్మి, జి నాగమణి, తుమ్మల భాను, కావూరి రత్నకుమారి, ఇందుగలరజిని, రావి, కుసుమ రాయి ప్రభావతి, లంక బేబీ సరోజినీ, లంక పద్మశ్రీ తదితర భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా సరస్వతి పూజ



**కాకినాడ,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** గాంధీనగర్ పూల వారి వీధిలో సాధన ట్యుటోరియల్ వ్యవస్థాపకురాలు నందూరి మైథిలి పర్యవేక్షణలో గత 25 సంవత్సరాల నుండి 1వ తరగతి నుండి పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులకు అనుభవగ్యులైన ఉపాధ్యాయులతో విద్యను నేర్పుతూ భావితరాలకు భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఈ ట్యుటోరియల్ నుండి అనేక మంది విద్యార్థిని విద్యార్థులు పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ,ఎంసెట్ ,ఐఐటి, నీట్ ఎగ్జామ్స్ కూడా శిక్షణ ఇస్తూ ముందుకు సాగుతుందని ట్యుటోరియల్ కర్ స్టూడెంట్ నందూరి బాలసుబ్రహ్మణ్యం మీడియాకు వివరించారు. ఈరోజు ఈ క్రోధి నామ సంవత్సరంలో శరన్నవరాత్రుల సందర్భంగా సరస్వతి పూజను విద్యార్థిని విద్యార్థులుతో అలాగే అధ్యాపకుల ఆధ్వర్యంలో వేదమంత్రాల పండితుల మధ్యన ఘనంగా సరస్వతి పూజ జరిపిస్తున్నట్లు కర్ స్టూడెంట్ నందూరి బాలసుబ్రమణ్యం మీడియాతో తెలియజేశారు. అనంతరం విద్యతో పాటు సాంస్కృత కార్యక్రమంలో భాగంగా నృత్య ప్రదర్శన చేసిన ఆశ్రమ స్కూలు నుండి ఆరవ తరగతి చదువుతున్న సాన్విత, సార్వాని గానం అక్షరా స్కూల్ సిక్స్త్ క్లాస్ చదువుతున్న లాస్య భగవద్గీత శ్లోకం చేసిన వారు యు లక్ష్మి మధుర గీతాలు వినిపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సురేఖ, యశోద,రాణి,వళ్ళు పావని, నిఖిల్, శామ్యూల్ ,రాహుల్ ఉమా దేవి, జ్యోతి ప్రియా అలాగే విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు. అనంతరం పూజలో పాల్గొన్న విద్యార్థినీ,విద్యార్థులకు, విద్యార్థి తల్లిదండ్రులకు ప్రసాదం వితంత్రణ జరిగిందని తెలిపారు.

# 22 ఏ భూముల బదిలీలలో మహిళా అధికారి హస్తం ?

**విస్సన్నపేట,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** రెవెన్యూ శాఖలో 22 ఏ పరిధిలోని భూములు అమ్మకాలు కొనుగోలుకు ఆమోదయోగం కాదని తెలుస్తోంది. రెవెన్యూ శాఖ పరిధిలో ఒక మహిళా అధికారి రూల్స్ బ్రేక్ చేస్తూ ఒక ముస్లిం సామాజిక వర్గానికి చెందిన కుటుంబం భూములు వేరే వారికి బదిలీ చేయడమే గాక పాస్ బుక్కులు కూడా మంజూరు చేసినట్లుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ భూములకు సంబంధించి గడిచిన ప్రభుత్వాల పరిపాలనలో వాస్తవ విషయాలు తెలియవలసి ఉన్నది. సంబంధిత నెంబర్ కలిగిన భూములను గతంలో ఒక వ్యక్తి పేరును ఉన్న భూమి అమ్మకం జరిగిందా లేదా కొన్నారా లేదా కొనకుండానే అధికారుల చొరవతో పాస్ బుక్కులు పేర్లు మారాయా అనే సమాచార వాస్తవ రూపం వెలుగులోకి రావాల్సి ఉన్నది

# మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని అన్నదానం





**ఆగిరిపల్లి, అక్టోబరు 9 (వార్తాప్రభ) :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని, మండల కేంద్రమైన ఆగిరిపల్లి లో యాదవ సామాజిక వంశం నేతృత్వంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమంలో జరిగింది. ఆగిరిపల్లి నుండి శోభనాపురం వెళ్లే రోడ్డులో (దమ్మన్న మండపం వద్ద) దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఏడవ రోజు కనకదుర్గమ్మ అమ్మవారు సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా సమీపంలోని బహిరంగ ప్రదేశంలో సుమారు 4,000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామంలోని అన్ని సామాజిక వర్గాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పలువురికి ఆదర్శంగా నిలిచిన విశ్రాంతి ఉద్యోగి మన్నెం గుడేర



**మచిలీపట్నం, అక్టోబరు 9 (వార్తాప్రభ) :** ఉన్నంతలో సంతృప్తిగా జీవిస్తూ పదుగురికి ఉపయోగపడాలనే తపనతో ఉండేవారు అరుదుగా ఉంటారు. ఉపాధ్యాయునిగా ఎందరికో విద్య దానం చేసి రిట్కెరయిన మన్నెం గుడేర తనకున్న దానిలో సహాయం చేస్తూ వస్తున్నారు. అందులో భాగంగా 60వేల రూపాయిలు విలువ చేసే క్రీడా పరికరాలను మచిలీపట్నంలోని మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డా.సుందరాచారికి బహూకరించారు. తన తండ్రి మన్నెం గుడేరా చేయదలచిన సహాయాన్ని అన్ని విధాలా ఆయన కుమారుడు కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల విద్యుత్‌శాఖ నోడల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కరరావుకు ప్రోత్సహించారు. స్వయంగా భాస్కరరావు తన తండ్రిని మెడికల్ కాలేజికి తీసుకెళ్ళి క్రీడా పరికరాలను ప్రిన్సిపాల్‌కు అందజేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ గుడేరాను అభినందించి దుశ్శాలువాతో సత్కరించారు. అలాగే భాస్కరరావును కూడా సత్కరించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.స్వర్ణలత, అకౌంటెంట్ లక్ష్మణరావు, పిఇటి నాగరాజు, కళాశాల ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితుడుసుభానీకి రూ.27వేల ఆర్థిక సహాయం..



**చల్లపల్లి: అవనిగడ్డ, అక్టోబరు 9 (వార్తాప్రభ) :** రెండు కిడ్నీలు పాడైపోయి డయాలసిస్ చేయించుకుంటున్న బాధితుడు సుభానీకి చల్లపల్లి రాజా వారి కళాశాలకు చెందిన 1993-94 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు తమవంతు సాయంగా 27వేల రూపాయల నగదును సుభానీకి అందించారు. ఉప్పాల గణపతి, ఉప్పాల రవికృష్ణ (చిన్ని), బెల్లంకొండ పోతురాజు, షేక్ సుభానీ, జంపాన కోటేశ్వరరావు, జెహెచ్.ఎస్.హేమ శంకరప్రసాద్, ముజీబ్, బెజవాడ బుజ్జి రావెళ్ల రవికిరణ్, కొల్లి ఫణి తదితరులు సాయం అందించిన వారిలో ఉన్నారు. దాతలు స్పందించి నిరుపేద కుటుంబానికి చెందిన సుభానీని ఆదుకునేందుకు చొరవ చూపాలని పూర్వ విద్యార్థులు విజ్ఞప్తి చేశారు.

# వృద్ధాశ్రమంలో ఆయుష్ వారి ఉచిత రక్తదాన శిబిరం



**కూకట్ పల్లి,అక్టోబర్9(వార్తాప్రభ)** శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ బుధవారం ఆయుష్ వారి ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఆల్విన్ కాలనీ వృద్ధాశ్రమంలో వ్యవస్థాపకురాలు రాజేశ్వరి ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు దుర్గారాణి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,బస్తీ వాస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పట్నం మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 9 (వార్తాప్రభ)** : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి బుధవారం తెలంగాణ రాష్ట్ర శాసమండలి చీఫ్ విప్ గా పదవి బాధ్యతలు తీసుకుంటున్న సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధమ్మని శ్రావణ్ కుమార్, డాక్టర్ అవిజే.జేమ్స్ , సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, ఎన్.ఎం.సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పలు సీసీ రోడ్ల నిర్మాణాలకు కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 9 (వార్తాప్రభ):** కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ బీ బ్లాకులో 50 లక్షలు అంచనా వ్యయంతో, ప్రేమ్ నగర్ ఏ బ్లాకులో 45 లక్షలు అంచనా వ్యయంతో, కొత్తగూడ విలేజ్ సఫారీ నగర్ కాలనీలో



32 లక్షలు అంచనా వ్యయంతో మొత్తంగా ఒక కోటి ఇరవై ఏడు లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో మంజూరు అయినటువంటి నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు గాను పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్,స్థానిక నాయకులతో కలసి శంకుస్థాపన చేయుట జరిగింది. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా స్థానిక నాయకులు,ప్రజలు, కార్యకర్తలు,సీనియర్ నాయకులు ఊట్ల కృష్ణ ముదిరాజ్,రాజు యాదవ్,గ్రంధాలయ చైర్మన్ నీరుడి గణేష్ ముదిరాజ్, రక్తపు జంగం గౌడ్,లక్ష్మణ్ గౌడ్,రాములు గౌడ్,జాఫర్, బ్లూ మూన్ స్కూల్ ప్రిన్సిపాల్ కిరాణ్, హిమమ్,డా.రమేష్, సయ్యద్ ఉస్మాన్,గిరి గౌడ్, గొళ్ళెం యాదగిరి,ఉప్పరి అశోక్ సాగర్,తిరుపతి యాదవ్,ఊట్ల లక్ష్మణ్, మంగళరాపు తిరుపతి, రజనీకాంత్,కచ్చావా దీపక్, సత్యం గౌడ్,ప్రభాకర్,శ్రీకాంత్, ముక్బల్ చిచ్చా,బురాన్, రాజశేఖర్,మంగలి కృష్ణ, సంతోష్,రెడ్డమ్మ,షఫీ, వాసీమ్, జహంగీర్,పార్థు తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతో మంచి వైద్యాన్ని ప్రజలకు అందించాలి

## -రాహుల్ ఫార్మసీ అండ్ పాలి క్లినిక్ ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పిలుపు



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 9 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోలిదొడ్డి మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 'రాహుల్ ఫార్మసీ మరియు పాలీ క్లినిక్ ను 'బుధవారం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మరియు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంగా హాస్పిటల్స్ పనిచేయాలని అన్నారు. తదంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సేవ దృక్పథంతో మంచి వైద్యాన్ని అందుబాటు ధరలో అందిస్తూ పేరు గడించాలన్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా అధునాతన హంగులతో ఈ రాహుల్ ఫార్మసీ మరియు పాలీ క్లినిక్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ రాహుల్,నీలిమ,విద్య యాదవ్,నితిన్ యాదవ్, రాజేంద్ర,గోపాల కృష్ణ, మల్లికార్జున,ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు కాలనీ వాసులు,స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి నోటిఫికేషన్-2 ఫిట్టర్ల అభ్యర్థుల తీవ్ర నిరాశ

■ చాలా వేకెన్సీలు ఉన్నాయి ■ 47 పోస్టులు ఇవ్వడం ఏమిటి ? ■ పోస్టులు పెంచాలని అభ్యర్థుల ఆవేదన




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 9 (వార్తా ప్రభ (ప్రతినిధి)** కొత్తగూడెం,సింగరేణి లో నోటిఫికేషన్ -2 ఫిట్టర్ ట్రైనీ ఉద్యోగాలలో అభ్యర్థులకు నామమాత్రపు పోస్టులు ఇచ్చారని అభ్యర్థులు వాపోతున్నారు, గతంలో ఎన్నడు లేనివిధంగా కేవలం 47 పోస్టు ఇవ్వడంతో అభ్యర్థులు తివ్రా నిరస వ్యక్తం చేస్తున్నారు , కంపెనీ అవసరాల దృశ్య టెక్నికలు పోస్ట్ ఫిట్టర్ కంపెనీ వ్యప్తముగా చాల వైకెన్సీ వున్నపాటికి 47 పోస్టు ఇవ్వటం ఏమిటని ఇధి కేవలం నామమాత్రపు. నోటిఫికేషన్నే అని అంటున్నారు గత సంవత్సరం మణుగూరు ఏరియా నుంచి 15 మందీ ఫిట్టర్లు మందమర్రి ఏరియా నుంచి 15 మందీ ఫిట్టర్లు రామగుండం ఏరియా కు బదిలీ చేశారని, గత ప్రభుత్వం రాజకీయ నాయకులు వత్తిళ్ల వల్ల మణుగూరు ఏరియా ఫిట్టర్లు బదిలీ ఆపేశారని ,తిరిగి మల్లి15 మందీ ఫిట్టర్లును మణుగూరు ఏరియా నుంచి గత నెలలో కొత్తగూడెం ఏరియాకు బదిలీ చేశారని అనుకుంటున్నారు,మణుగూరు ఏరియా లో ఫిట్టర్ల కొరత వున్నప్పటికి కొత్తగూడెం బదిలీ చేయడంతో కార్మికులు తీవ్ర నిరాశకు గురి అవుతున్నారు, మణుగూరు ఏరియాలో ఫిట్టర్లు లేకుండా కొన్నిసర్లు షిఫ్టు నడుస్తున్నట్లు తెలుస్తోంది,15 మంది ఫిట్టర్లు లాలో కొంతమంది కొత్తగూడెం ఏరియా లో రిపోర్ట్ చేసినప్పటికి మరికొందరు మస్టర్ లాక్ అవ్వడంతో దిక్కు తోచని స్థితిలో రాజకీయ నాయకులు యూనియన్ నాయకుల చుట్టు తిరుగుతున్నట్లు సమాచారం ,ఇంతలా కొరత వున్న ఫిట్టర్లు ఇప్పటికైనా ఫిట్టర్లు పోస్టా సంక్య పెంచాలని సింగరేణి సింగరేణి ఎండి, బలరాంని ఉపముఖ్యమంత్రి భట్టివికమార్కని అభ్యర్థులు కోరుతున్నారు కంపెనీ ఫిట్టర్లు కొరత తో కంపెనీకి నష్టం జరగకుండా ఎక్కువ సంక్యలో రిక్రూట్ చేసుకోవాలని సింగరేణి ఫిట్టర్లు కోరుతున్నారు,ఇప్పటికి కంపెనీ ఎంపిక చేసిన ఫిట్టర్ ఎంపిక జాబితా పెట్టడానికి సమయం వుంధీ కవునా కంపెనీ పునరాలోచన చేసి కంపెనీ కి అభ్యర్థులకు నష్టం జరగకుండా చూస్తారని ఆశాబావం వ్యక్తం చేస్తున్నారు

# కాన్సీరామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

■ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 9 (వార్తా ప్రభ (ప్రతినిధి)** కొత్తగూడెంలి: బహుజన ఉద్యమ సిద్ధాంత కర్త,రాజకీయ వ్యూహకర్త,బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యులు కాన్షీరామ్ 18వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక కొత్తగూడెం క్లబ్ లో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పాల్గొని కాన్సీరామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ రాజకీయ వ్యవస్థలో పెను మార్పులు సాధించిన బహుజన యోధుడు,బహుజన రాజ్యాధికార స్వాప్నికుడు కాన్షీరామ్ అని,బహుజన మహనీయులైన జ్యోతిరావు పూలే,ఛత్రపతి సాహుజీ మహారాజ్,శ్రీ నారాయణ గురు,పెరియార్ రామస్వామి నాయకర్,బాబా సాహెబ్ అంబేద్కర్ లపోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని బహుజన రాజ్యాధికార సిద్ధాంతాన్ని రూపొందించి 14 ఏప్రిల్ 1984లో బహుజన్ సమాజ్ పార్టీ స్థాపించారని,తద్వారా అధికారానికి దూరంగా ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీలైన బహుజనులకు ఉత్తరప్రదేశ్ లో అధికారం రుచి చూపించారని,ఆత్మగౌరవం కోసం,విముక్తి కోసం,అసమానత్వం,అన్యాయం,అణగారిన వర్గాలపై దాడులకు వ్యతిరేకంగా,అంటరానితనానికి వ్యతిరేకంగా,సమాజంలో సోదర భావం నింపుతూ కుల నిర్మూలన కోసం పోరాడిన మహనీయుడు కాన్సీరామ్ అని కొనియాడారు. బహుజన మహా పురుషుల చరిత్రను వారి పోరాటాలను దేశవ్యాప్తంగా సైకిల్ ర్యాలీలు నిర్వహించి చైతన్య పరిచారని,సామాజిక పరివర్తన కోసం పరితపించారని నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని,కాన్సీరామ్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాంపాటి నరేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి వీరు నాయక్,జిల్లా కోశాధికారి పీక మల్లికార్జునరావు,కొత్తగూడెం,ఇల్లందు,పినపాక నియోజకవర్గ అధ్యక్షులు నాగుల రవికుమార్,అజ్మీరా వెంకన్న,సత్య వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట

- ఎమ్మెల్యే గాంధీతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 9 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 1 కోటి 87 లక్షల 90 తొంభై వేల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు బుధవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మరియు శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిలుగా పాల్గొని శంఖుస్థాపనలు చేశారు. మొదటగా రాయదుర్గం లో గల దర్గా నుండి పంచవటి కాలనీ నాలపై లో రూ. 39.00 లక్షలతో బాక్స్ కల్వర్ట్ నిర్మాణం,గౌలిదొడ్డి,కేశవ నగర్ కాలనీ లో రూ. 49.55 లక్షలతో సీసీ రోడ్లు,గోపనపల్లి వికర్ సెక్షన్ కాలనీ లో రూ. 49.60 లక్షలతో లక్షలతో సీసీ రోడ్లు, గోపనపల్లి లో గల అవంతిక గోదావరి అపార్ట్మెంట్స్ లో రూ 49.75 లక్షలతో సీసీ రోడ్లు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని,మరియు శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ కాలనీలను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే దిశగా తమ చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళ నాయకులు,మహిళ కార్యకర్తలు,అనుబంధ సంఘాల ప్రతినిధులు,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు,అభిమానిలు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఏక్నాథ్ దున్గే



**కూకట్ పల్లి,అక్టోబర్9 (వార్తాప్రభ)** :పటాన్ చెరువు నియోజకవర్గం చిట్కుల్ విలేజ్ లో బుధవారం శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండప నిర్వాహకుల ఆహ్వానం మేరకు గొందళి సమాజ్ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏక్నాథ్ దుగ్గే ముఖ్య అతిథిగా వెళ్లి అమ్మవారి మండపం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏక్నాథ్ దున్గే మాట్లాడుతూ అంబా భవాని ఆశీస్సులు ఎల్లకాలం అందరి మీద ఉండాలని అందరు ఆయురారోగ్య ఐశ్వర్యాలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంజయ్ ప, ప్రభాకర్ కాలే, జి.దత్తు,డి.తిలక్ జి.సందీప్ గొందళి సమాజ్ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

# చిన్నారులకు నోటు బుక్స్, పెన్నులు అందజేత - జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ వెల్లడి



**కూకట్ పల్లి,అక్టోబర్9 (వార్తాప్రభ):** కూకట్ పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డు కాలనీలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయ కమిటీ చైర్మన్ చెఅకు కుమారస్వామి, చంద్రశేఖర్ గుప్తా మరియు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలలో బాలలతో జరుగుతున్న సరస్వతి పూజ కార్యక్రమలో పాల్గొని బాల, బాలికలకు పుస్తకాలు, పెన్నులను అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, అంజి, సూర్య, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిదో తరగతిలో సీటు సాధించిన శ్రీ సాయి ఎక్స్ లెంట్ విద్యార్థి



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా. అక్టోబర్ 9 (వార్తా ప్రభ ప్రతినిధి)** జూలూరుపాడు, మండల లోని పాపకొల్లు రోడ్డు నందు గల శ్రీ సాయి ఎక్స్ లెంట్ కోచింగ్ సెంటర్ నందు ఎనిమిదో తరగతి కోచింగ్ తీసుకున్న సూరారం గ్రామననివాసి బానోత్ మురళీధర్ ఎనిమిదవ తరగతి నందు నవోదయ కోచింగ్ సెంటర్ ఎక్స్ లెంట్ లో తీసుకుని, తొమ్మిదవ తరగతిలో సీటు సాధించి ఎక్స్ లెంట్ పేరును జిల్లా స్థాయిలోవినబడేలా సాధించాడు. ఈ సందర్భంగా సాక్ష్యం డైరెక్టర్ హుస్సేన్ విద్యార్థిని అభినందించి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు గురుకుల నవోదయ కోచింగ్ ఇస్తూ వారి యొక్క ఉన్నత స్థానానికి గురుకుల నవోదయ సీట్లు సాధించి స్కూల్ పేరుని జిల్లా స్థాయిలో రాణిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను ఘనంగా శాలువాతో సత్కారం -జనంపల్లి పురంధర్ రెడ్డి



**కూకట్ పల్లి, అక్టోబర్9(వార్తాప్రభ)** శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణా నగర్ బస్తీలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాలనీలోని వివిధ పనులు చేసే కార్మికులకు దసరా పండుగ సందర్భంగా సుమారు 30 మంది కార్మికులకు శాలువాలతో సన్మానం చేసి గిఫ్ట్ కవర్ నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరిని పేరు పేరునా అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి మాట్లాడుతూ పనిచేసే వివిధ కార్మికులకు ప్రతి సంవత్సం దసరా పర్వదినం సందర్భంగా సన్మానం చేయడం గర్వపడుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆర్ రామచంద్ర రావు, కమిటీ సభ్యులు జి ప్రసాద్, శ్రీధర్ రావు, వెంకటేశ్వరరావు, సూర్యనారాయణ,మూర్తి, హలక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 9 (వార్తాప్రభ)** : శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 132 జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి అన్నదాన కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, శ్రీ రామాంజనేయ యువజన సంఘం చైర్మన్, కె.యం.ప్రతాప్ విచ్చేసి,అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు, కుత్బుల్లాపూర్ గ్రామ వాసులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## హ్యాట్రిక్ విజయాలు బీజేపీకే సొంతాలు

ఒకసారి గెలవడమే రాజకీయ పార్టీలకు కష్ట సాధ్యం అవుతోంది. దానికి రెండోసారి రిపీట్ చేయాలంటే చాలా కష్టాలు పడాల్సిందే. కానీ అతి సులువుగా హ్యాట్రిక్ విజయాలను బీజేపీ నమోదు చేస్తోంది. అది కూడా అప్పటిదాకా ఆయా రాష్ట్రాలలో లేని ట్రెండ్ ని సృష్టిస్తోంది. బీజేపీ తాజాగా హర్యానాలో మూడోసారి గెలిచి హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసింది. నిజానికి ఇక్కడ రెండు సార్లు వరసగా గతంలో కాంగ్రెస్ కూడా గెలిచింది. ఈసారి గెలుపు బీజేపీకి కష్టం అనుకుంటున్న నేపథ్యంలో బీజేపీ దానిని సుసాధ్యం చేసి చూపించింది. ఔరా అనిపించింది. ఇంతే కాదు దేశంలో హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసిన రాష్ట్రాలు బీజేపీ ఖాతాలో అనేకం ఉన్నాయి. బీజేపీకి కంచుకోట లాంటి గుజరాత్ లో ఆ పార్టీ డబుల్ హ్యాట్రిక్ నే సాధించి మూడవ హ్యాట్రిక్ దిశగా సాగుతోంది. 1995 నుంచి ఆ రాష్ట్రంలో బీజేపీ అధికారంలో ఉంది. అంటే మూడు దశాబ్దాల కాలం అన్న మాట. కాంగ్రెస్ తరువాత ఈ రికార్డు బీజేపీకే సొంతం. ఇక మధ్యప్రదేశ్ లో చూస్తే బీజేపీ 2003 నుంచి ఈ రోజు దాకా అధికారంలో ఉంటూనే వస్తోంది. అంటే సుదీర్ఘంగా 21 ఏళ్ళ నుంచి అన్న మాట. ఈ మధ్యలో అయిదు ఎన్నికలను బీజేపీ ఎదుర్కొంది. అంటే ఇప్పటికే హ్యాట్రిక్ సాధించేసింది. డబుల్ హ్యాట్రిక్ కి 2028లో జరిగే ఎన్నికలు సరిపోతాయి. అపుడు కూడా గెలిస్తే బీజేపీ డబుల్ హ్యాట్రిక్ ఖాతాలోకి మధ్యప్రదేశ్ వస్తుంది. ఇక చత్తీస్ ఘడ్ రాష్ట్రం తీసుకుంటే 2003 నుంచి 2018 దాకా మూడు సార్లు వరసగా ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ కొట్టింది. 2018లో ఓటమి పాలు అయినా 2023లో మళ్లీ అధికారంలోకి వచ్చింది. అదే విధంగా గోవా వంటి రాష్ట్రంలో అయితే 2012 నుంచి వరసగా మూడు ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ కొట్టిన బీజేపీ 2022లో నాలుగోసారి గెలిచింది. అంటే డబుల్ హ్యాట్రిక్ దిశగా సాగుతోంది అన్న మాట. ఇక దేశంలో పెద్ద రాష్ట్రం అయిన ఉత్తర ప్రదేశ్ లో వరసగా రెండు సార్లు గెలిచింది. ఉత్తరాఖండ్ లోనూ రెండు సార్లు గెలిచింది. మణిపూర్ లోనూ అదే జరిగింది. ఇలా దేశంలో బీజేపీ వరస విజయాలు అందుకున్న రాష్ట్రాలు చాలానే కనిపిస్తున్నాయి. బీజేపీ విషయం ఏంటి అంటే ఒకసారి అధికారం అందుకుంటే ఇక ఓటమి వైపు చూడకుండా పార్టీ నిర్మాణం ఎలా చేయాలో బాగా తెలుసు. పైగా ఆరెస్సెస్ తోడు కూడా ఉంటుంది. అందుకే బీజేపీకి అధికారం అప్ప చెప్పొద్దు అని అంతా అంటారు. బీజేపీ కనుక ఒక్కసారి వచ్చిందంటే పాతుకుని పోతుంది అని చరిత్ర చెబుతోంది. అంతలా బీజేపీ తన పొలిటికల్ ఫిలాసఫీతో ముందుకు సాగుతోంది. దేశంలో ఇతర పార్టీలు బీజేపీ వరస విజయాలను చూసి నేర్చుకోవాల్సింది ఒకటి ఉంది. పార్టీకే బీజేపీ ఫస్ట్ ప్రయారిటీ ఇస్తుంది. ఎంతటి సీనియర్ ని అయినా అవసరం లేదు అనుకుంటే తప్పించేస్తుంది. అదే విధంగా సామాజిక సమీకరణలతో పాటు ప్రజల కోణంలో కూడా ఆలోచించి చివరి క్షణంలోనూ సీఎం లను మార్చేస్తుంది. అలాగే హర్యానాలో ఎన్నికల ముందు మనోహార్ ఖట్టార్ ని మార్చేసి బీజేపీ ఘన విజయం అందుకుంది.

## ఘనంగా ప్రపంచ తంతి తపాల దినోత్సవం!!!

### పోస్టల్ సేవలకు 5కె రన్ ర్యాలీ!!!




**మచిలీపట్నం అక్టోబర్ 9 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం బుధవారం ప్రపంచ తంతి తపాల దినోత్సవం సందర్భంగా మచిలీపట్నం తపాలా శాఖ ఉద్యోగులు వినూత్న రీతిలో పోస్టల్ సేవలను ప్రజలకు తెలియపరిచారు. పోస్ట్ ఆఫీస్ నుండి కోనే సెంటర్ మీదుగా 5కే రన్ తపాల దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. పోస్టర్ శాఖ మచిలీపట్నం వారు ఉత్తరాలకే పరిమితం కాకుండా మారిన కాలానికి అనుగుణంగా తమ సేవలు బట్వాడా, మనీ ఆర్డర్, ఆధార్, జీవిత బీమా తదితర సేవలను పోస్టల్ శాఖ అందిస్తున్నారని తెలిపారు. బ్యాంకులు లేని గ్రామీణ ప్రాంతాలలో పోస్ట్ ఆఫీస్ బ్యాంకుగా వ్యవహరిస్తుందని పోస్ట్ ఆఫీస్ బ్యాంక్ సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని సిబ్బంది తెలియజేశారు. ప్రతి సంవత్సరం పోస్ట్ ఆఫీస్ లో పోస్టల్ వారోత్సవాలు నిర్వహిస్తామని "ఫిట్ పోస్ట్ ఫిట్ ఇండియా" అని నినాదంతో పోస్టల్ సేవలను ప్రజలకు వేగవంతంగా అందించే విధానం కొనసాగిస్తున్నామని సిబ్బంది తెలిపారు. పోస్టల్ వారోత్సవాలలో భాగంగా ప్రజలకు తమ సేవలను గురించి పోస్టల్ ఉద్యోగులు వివరించారు. పోస్ట్ ఆఫీస్ సేవలను పూర్తిగా తెలుసుకోవాలంటే దగ్గరలో ఉన్న తమ పోస్ట్ ఆఫీస్ ను సందర్శించి తమ సేవల గురించి ప్రజల అభిప్రాయాలు, సూచనలు పోస్ట్ ఆఫీస్ కు తెలియపాలని సిబ్బంది ప్రజలను కోరారు. రానున్న రోజుల్లో పోస్ట్ ఆఫీస్ కార్యాలయం సేవలు ప్రజలకు మరింత దగ్గర కానుందని పోస్ట్ ఆఫీస్ సేవలు మరింత విస్తృతం చేస్తామని, దేశంలో ఉన్న ప్రజలు పోస్ట్ ఆఫీస్ సేవలను ఆదరిస్తున్నా విధానం చాలా గర్వంగా ఉందని ఉద్యోగులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్, పోస్టల్ సిబ్బంది పోస్ట్ మాన్ లు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మేకపాటి పరామర్శ

**అనుమసముద్రంపేట అక్టోబర్ 09 (వార్తాప్రభ)** మండలంలోని శ్రీకొలను వైఎస్సార్సీపీ నాయకులు అంబవరపు కోటిరెడ్డి సోదరి మాజీ సర్పంచ్ జయమ్మ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పరామర్శించారు.



బుధవారం శ్రీకొలను గ్రామంలో వారి నివాసానికి పార్టీ మండల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలతో వెళ్లిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి కోటిరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. జయమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వారి వెంట వైఎస్సార్సీపీ నాయకులు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## శ్రీ కాళరాత్రి (భయంకర) దేవీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ దేవీ కరుమారి అమ్మన్ అమ్మవారు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలోని చనమోలు వెంకట్రావు ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న స్వయంభూ శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో శ్రీ దసరా శరన్నవరాత్రి మహోత్సవంలో వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో భాగంగా శ్రీ దేవి కరుమారి అమ్మ వారు బుధవారం మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ కాళరాత్రి (భయంకరి) దేవి రూపం లో భక్తులకు దర్శనమిచ్చారు. వేలాదిమంది భక్తులు అమ్మవారి ని పూజించారు. అమ్మవారికి ముత్తైదువులకు సారె సమర్పించారు. **ధ్యానం** ఏకవేణీ జపాకర్ణపూర నగ్నా ఖరాస్థితా ? లంబోష్ఠీ కర్ణికాకర్ణీ తైలాభ్యక్త శరీరిణీ ? వామపాదోల్లసల్లోహలతాకంటకభూషణా ఎ వర్ధన్మూర్ధధ్వజా కృష్ణా కాలరాత్రిర్భయంకరీలి శ్లోకం తో శక్తి పీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శక్తి పీఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి (దాసు) స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకల్లో ప్రతిరోజూ సాయంత్రం ఉత్సవ మూర్తిని పల్లకిలో నగరోత్సవం నిర్వహిస్తుండగా భక్తులు అడుగడుగునా పల్లకీ కి బ్రహ్మరథం పడుతున్నారు. ఇదిలావుండగా శక్తి పీఠంలో నిత్యం అన్నదానం నిర్వహిస్తున్నారు.

## శ్రీ సరస్వతీ దేవి గా దర్శనమిచ్చిన చిట్టినగర్ మహాలక్ష్మి అమ్మవారు

■ అమ్మవారిని దర్శించుకున్న రోడ్ ■ సేఫ్టీ అథారిటీ చైర్ పర్సన్ అంజనా సిన్హా



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 9 : (వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక చిట్టినగర్ లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న దసరా మహోత్సవంలో భాగంగా బుధవారం అమ్మవారు శ్రీ సరస్వతీ దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. మూలా నక్షత్రం కావడంతో తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీ సరస్వతి దేవి అలంకారంతో దర్శనమిచ్చిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని పూజాదికాలు నిర్వహించారు. అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ సేఫ్టీ అథారిటీ చైర్ పర్సన్ అంజనా సిన్హా అమ్మవారిని దర్శించుకున్నారు ఆమెకు దేవస్థానం పాలకమండలి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, గౌరవాధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లాడుతూ దసరా మహోత్సవాల సందర్భంగా ప్రతినిత్యం వేలాది మంది భక్తులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుంటున్నారని చెప్పారు. ప్రతిరోజు సాయంత్రం వేళల్లో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తుందని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు, మజ్జి ఈశ్వరరావు, తొత్తడి భరత్ కుమార్ , పోతిన సాంబశివరావు, భోగవల్లి శ్రీధర్ , ముదిలి గణేష్, బంక హనుమంతరావు, ఈది ఎల్లా రాజారావు, పిళ్లా విజయ్ కుమార్, మజ్జి శ్రీనివాసరావు పోతిన వెంకట ధర్మారావు, గూడేల రామకృష్ణ, కామందుల నరసింహారావు, తమ్మిన సూర్యకుమారి, పసుకు రమ,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీకు కలెక్టర్ హామీ!!!



**మచిలీపట్నం అక్టోబర్ 9 (వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యా సంస్థలలో ఫీజు రాయితీ అంశాన్ని పరిశీలించి త్వరలోనే సంబంధిత జిల్లా విద్యా శాఖకు ఆదేశాలు జారీ చేస్తానని కృష్ణాజిల్లా కలెక్టర్ డి. కె.బాలాజీ హామీఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తరుపున వర్కింగ్ జర్నలిస్టుల అందరి పిల్లలకు ప్రైవేటు విద్యా సంస్థలలో 50% ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ బుధవారం కృష్ణాజిల్లా కలెక్టర్ డి. కె.బాలాజీ జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్ లో ఏపీ ఎంపీఎ నాయకులుమన్నె సోమేశ్వరరావు, పుట్టి కృష్ణప్రసాద్, బత్తుల రామకృష్ణ లు కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందచేశారు. ఫీజు రాయితీ సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఈ అంశానికి సంబందించి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ నిన్న జారీచేసిన ప్రొసీడింగ్స్ కాపీని చూపించి ఇదే తరహాలో కృష్ణాజిల్లా లోని అక్రిడేషన్ జర్నలిస్టుల పిల్లలకు కూడా ప్రైవేటు విద్యా సంస్థలలో 50 శాతం రాయితీని అందించాలని ఏపీ ఎంపీఎ నాయకులు కలెక్టర్ ను కోరారు. ఈ అంశం పై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ జర్నలిస్టుల నాయకులకు మాట ఇచ్చారు. ఏపీ ఎంపీఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మన్నె సోమేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టి కృష్ణప్రసాద్, జిల్లా ఆర్గనైజ్ సెక్రటరీ బత్తుల రామకృష్ణ తదితరులు కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## పంట రుణాలు రీ షెడ్యూల్ జిల్లా కలెక్టర్!!!



**మచిలీపట్నం అక్టోబర్ 9 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం బుధవారం కృష్ణా జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, సంభవించిన వరదలకు పంటలు దెబ్బతిన్న రైతులు వారు తీసుకున్న పంట రుణాలు రెండు సంవత్సరాల వరకు రీ షెడ్యూల్ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తీసుకున్న పంట రుణాలు తిరిగి చెల్లింపు మారిటోరియం (తాత్కాలిక నిషేధం)తో కలిపి రెండు సంవత్సరాల వరకు పొడిగింపు చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ వివరించారు. ఈ విధంగా చేసుకుంటే రైతుల నుండి అదనంగా ఎలాంటి జరిమానా వడ్డీ వసూలు చేయడం జరగదన్నారు. ఈ సౌకర్యం వర్తించాలంటే సంబంధిత పంట రుణము చెల్లించే గడువు దాటిపోయి ఉండకూడదన్నారు. కావున జిల్లాలో పంట రుణాలు తీసుకున్న రైతులు వారికి సంబంధించిన బ్యాంకులను సంప్రదించి వారి పంట రుణాలను రీ షెడ్యూల్ చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే బ్యాంకర్లు కూడా వారిని సంప్రదించిన రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలిగించకుండా అన్ని విధాల సహకారం అందించి వారి పంట రుణాలు రీ షెడ్యూల్ అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు.

## శ్రీ కనక దుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మూలా నక్షత్రం రోజున సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారిని సీఎం దర్శించుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కి స్వాగతం పలికిన పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి)దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ కేశినేని శివనాద్, మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ సృజన , ఈ ఓ కే ఎస్ రామారావు,అమ్మవారి దర్శనం అనంతరం వేదపండితుల ఆశీర్వచనం అందుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన సీఎం చంద్రబాబు నాయుడు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి భక్తులకు పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రి తో కలిసి అమ్మవారిని దర్శించుకున్న ఎంపి కేశినేని శివనాథ్



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మూల నక్షత్ర పర్వదినమైన బుధవారం ఇంద్రకీలాద్రి పై శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శ్రీ సరస్వతీ దేవి అవతారంలో కొలువుతీరిన జగన్మాతను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హొమ్ మినిస్టర్ వంగలపూడి అనిత తో కలిసి విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ దర్శించుకున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , ఎంపి కేశినేని శివనాథ్ , హొమ్ మినిస్టర్ అనిత ఒకే సయమంలో దర్శనం కోసం రావటం జరిగింది. వీరికి దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, కార్యనిర్వహణాధికారి కెఎస్ రామరావులు ఆలయ అధికారులు, వేద పండితులు శాస్త్రోక్తంగా మేళ తాళాలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం రాష్ట్ర హొమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ లతో కలిసి దేవాదాయ శాఖ అధికారులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అమ్మవారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం పండితులు వేదాశీర్వచనం అందజేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన కుమార్తె ఆద్య తో అమ్మవారిని దర్శించుకున్నారు.

## 47 వ,డివిజనులో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పశ్చిమశాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ఆదేశాల మేరకు 47, వ డివిజన్ ప్రాంత వాసులకు తాగునీటి ఇబ్బందులను తొలగించడానికి చిట్టినగర్ లోని విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపం ప్రాంతంలో నూతన బూస్టర్ రూమ్ నిర్మాణం చేపడుతున్నారు. గత కొద్ది రోజులుగా టీఎంహెచ్ఐ స్కూల్ వద్దనున్న బూస్టర్ పంపు మొరాయించడం వలన తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని స్థానిక కూటమి నేతలు నాగోతి రామారావు, వేంపల్లి గౌరీ శంకర్ లు ఎమ్మెల్యే సుజనా దృష్టికి తీసుకెళ్లగా నూతన పంపు హౌస్ నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ బూస్టర్ పంపు నిర్మాణం పూర్తయితే లంబాడి పేట, ట్రైనర్ పేట, యానాదుల కాలనీ, తదితర ప్రాంత వాసులకు పూర్తిస్థాయిలో త్రాగునీరు అందుతుంది. బూస్టర్ రూమ్ నిర్మాణానికి రూ ఐదు లక్షల నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా పట్ల స్థానిక ప్రజలు హర్షం చేస్తున్నారు.

### ఆంధ్రప్రదేశ్ బిల్డర్స్ అసోసియేషన్ వారు మేముసైతం అంటూ వరద బాధితులకు నిత్యావసర సరుకుల కిట్లు అందజేత

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వరద బాధితులకు సహాయార్థం మా వంతు లో భాగంగా బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అమరావతి సెంటర్ కొంతమంది సభ్యుల సహకారంతో వరద బాధితులకు



బుధవారం నిత్యావసర సరుకుల కిట్లు అందించారు. కేఎల్ రావు పార్కు వద్ద సరస్వతీ ప్లాజా అపార్ట్మెంట్ వద్ద ఆంధ్రప్రదేశ్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ లయన్ ఏ నాగమల్లేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఆయన చేతుల మీదుగా అలాగే అసోసియేషన్ సభ్యులు చేతులు మీదుగా కూడా కొంతమంది నిత్యవసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిల్డర్స్ నాయకులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అసోసియేషన్ తరపున ఇలాంటి సాయం చేయడం అసోసియేషన్ ముందుకు రావడం ఆనందదాయకమని ఆయన తెలియజేశారు. తమ వంతు ఉడతా భక్తి సహాయాన్ని అందించడం కి మాకు అవకాశం కల్పించిన అసోసియేషన్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా అత్తులూరి నాగమల్లేశ్వరరావు ఈ సేవా కార్యక్రమానికి సహకరించినటువంటి బలివాడ శివకుమార్ పట్నాయక్, మధుసూదన రెడ్డి కి ,రాజశేఖర్, రాజు లను సత్కరించారు. అనంతరం బిల్డర్స్ మిత్రులు మన బిల్డర్ రాజశేఖర్ , రాజు, సింగినగర్ రాజరాజ్ పేట,ఆధ్వర్యంలో కూడా కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారితో మన మెంబర్స్ కూడా కొన్ని కిట్లను పంపించడం జరుగుతుందని బి ఏ ఐ అమరావతి సెంటర్ జనరల్ సెక్రటరీ బలివాడ శివకుమార్ పట్నాయక్ తెలిపారు.

## శ్రీ విజయ దుర్గా ఆలయంలో శ్రీ సరస్వతీ దేవి గా దర్శనమిచ్చిన అమ్మవారు

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ



పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని మిల్క్ ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం లో బుధవారం మూలా నక్షత్రం సందర్భంగా విజయదుర్గాదేవి అమ్మవారు శ్రీసరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులతో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. అలాగే బుధవారం సందర్భంగా గణపతి అభిషేక కార్యక్రమం మరియు షష్టి తిధి సందర్భంగా సుబ్రమణ్యేశ్వర స్వామి వారి అభిషేకం పురస్కరించుకొని అభిషేక కార్యక్రమం నిర్వహించారు. వేలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారి దర్శించుకొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సామూహికముగా చిన్నపిల్లలతో బాలా పూజా కార్యక్రమం నిర్వహించారు.

# వరద పరిహారం కోసం గంగపుత్రుల ఎదురు చూపులు..

- కృష్ణా నది వరదల్లో పడవలు, వలలు ధ్వంసం
- ప్రభుత్వం ఆదుకుంటేనే చేపల వేట.. లేకుంటే చావే శరణ్యం
- దాములూరు మత్స్యకారుల ఆవేదన

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 9 (వార్తా ప్రభ ప్రతినిధి):–** కృష్ణా నది వరదల పుణ్యమా అంటూ మండల పరిధిలోని దాములూరు మత్స్యకారులు జీవనోపాధి కోల్పోయారు. తరతరాలుగా చేపల వేట జీవనాధారంగా జీవిస్తున్న మత్స్యకారులను వరదలు కోలుకోలేని దెబ్బతీశాయి. రూ.లక్షల విలువైన పడవలు, వలలు ధ్వంసమయ్యాయి. దీంతో నెల రోజుల నుంచి చేపల వేట నిలిచిపోయి, జీవనోపాధి లేకుండాపోయింది. మరో వైపు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందక, ఇతర పనులకు వెళ్లలేక అష్టకష్టాలు పడుతున్నారు. కృష్ణా నది పరివాహక ప్రాంతమైన దాములూరులో 86 మంది చేపల వేటపై జీవనం సాగిస్తూ ఫిషర్ మెన్స్ సొసైటీలో సభ్యులుగా ఉన్నారు. ఇందులో 36 మంది స్థానికులు ఉన్నారు. అయితే ప్రభుత్వం నుంచి పరిహారం కొందరికి మాత్రమే అందిందని, మిగిలిన వారికి ఇప్పటి వరకు అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిహారం కోసం ఫిషర్ మెన్స్ సొసైటీ అధ్యక్షుడిని ప్రశ్నిస్తే అదిగో.. ఇదిగో అంటూ కాలయాపన చేసి ఇప్పుడు నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారని ఆరోపిస్తున్నారు. కనీసం నష్ట పరిహారం కోసం ఎంపికైన వారి జాబితాను కుడా చూపించడం లేదని వాపోతున్నారు. స్థానికులకు కాకుండా స్థానికేతరులకు నష్టపరిహారం చెల్లించారని చెబుతున్నారు. పరిహారం పొందిన వారి నుంచి ఒక్కొక్కరి వద్ద సొసైటీ అధ్యక్షుడు రూ.500 వసూలు చేసినట్లు ఆరోపిస్తున్నారు. వరద నష్ట పరిహారం చెల్లింపు విషయమై సొసైటీలో అవకతవకలు జరిగాయని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ



ప్రసాద్ జోక్యం చేసుకుని వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

**చేపల వేటకు వెళ్లకపోతే చావే శరణ్యం**ఎన్నో సంవత్సరాల నుంచి చేపల వేటపైనే జీవిస్తున్నాం. కృష్ణా నది వరదల్లో వలలు కొట్టుకుపోయాయి. పడవలు ధ్వంసమయ్యాయి. సొసైటీ సభ్యులుగా ఉన్న మేము నష్టపరిహారం కోసం దరఖాస్తు చేశాం. 36 మందికి ఒక్క రూపాయి కూడా జమ కాలేదు. పరిహారం అందిస్తేనే వలలు కొనుక్కోగలం. వేరే పనులు చేయలేం. చేపల వేటకు వెళ్లకపోతే చావే శరణ్యం. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలి.

**సొసైటీ భవనం మరమ్మతుల కోసం వసూలు– ఫిషర్ మెన్స్ సొసైటీ అధ్యక్షుడు**

సొసైటీ భవనం మరమ్మతుల కోసం సభ్యుల నుంచి రూ.500




వసూలు చేశాం. పది మందే ఇచ్చారు. కొంతమంది ఇవ్వలేదు. మొత్తం 90 మంది సభ్యులు ఉంటే 45 మంది లైసెన్స్ లు రెన్యువల్ చేసుకున్నారు. పరిహారం కోసం అందరి పేర్లు మత్స్య శాఖకు పంపాను. సగం మందికి మాత్రమే పరిహారం అందింది. మిగిలిన సగం మందికి పరిహారం చెల్లించాలని అడిగితే గ్రామస్థుడు సైకం గణపతి ఫిర్యాదు మేరకు నిలిపివేశామని చెప్పారు. మత్స్య శాఖ అధికారులు జాబితాను విడుదల చేయాలి.

## ఏటూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**చేజర్ల అక్టోబర్ 09 (వార్తాప్రభ)** ఏటూరు వావిలేరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారి నిర్వహించడం జరిగింది.మండల వ్యవసాయ అధికారి శశిధర్ మాట్లాడుతూ రైతులకు లాభసాటి వ్యవసాయం గురించి అవగాహన కల్పించారు అలాగే లాభసాటి వ్యవసాయానికి సంబంధించిన పలు రకాల పంటలను గూర్చి వివరించారు. పంటలకు వాడవలసిన ఎరువులను గురించి వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంబాబు ఏటూరు రామానాయుడు వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కాలనీలో పర్యటించిన శ్రీరాం నిహార్ బాబు



**జగ్గయ్యపేట అక్టోబర్ 9(వార్తా ప్రభ)** పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సోదరుడైన శ్రీరాం సాయి ప్రసాద్ కుమారుడు శ్రీరాం నిహార్ బాబు మంగళవారం పర్యటించారు. కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ తల్లి నవరాత్రి మండపాల వద్దకు మరియు సత్యమ్మ గుడికి వెళ్లి కొబ్బరికాయలు కొట్టి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. మరియు ఇటీవల వరదల కారణంగా ఇబ్బంది పడ్డ ప్రజలను పలకరించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు వరదల వల్ల నష్టపోయిన తమకు అధికారుల నిర్లక్ష్యంతో నిత్యవసర సరుకులు అందలేదని, ప్రభుత్వం నుండి వరద నష్టం డబ్బులు తమకు జమ కాలేదని. శాసనసభ్యుల సహకారంతో కొంతమందికి బియ్యం,దుప్పట్లు, నూనె పంపిణీ చేశారని. ఇంకా కొంతమందికి అందలేదని వారు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన శ్రీ రాం నిహార్ బాబు శాసనసభ్యుల దృష్టికి కాలనీ వాసుల సమస్యలు తీసుకెళ్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ యువత, ప్రజలు పాల్గొన్నారు.

## సరస్వతీదేవిగా నేడు దుర్గమ్మ దర్శనం

### వీణతో భక్తులకు చదువుల తల్లి సాక్షాత్కారం



**జగ్గయ్యపేట అక్టోబర్ 9 (వార్తప్రభ)**శరన్నవరాత్రుల్లో భాగంగా 7వ రోజైన బుధవారం (ఆశ్వయుజ శుద్ధ సప్తమి) నాడు ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని మార్కండేయ బజార్లో కొలువైన జగన్మాత కనకదుర్గమ్మ శ్రీసరస్వతీదేవిగా దర్శనమిస్తుంది. అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రానికి శరన్నవరాత్రుల్లో ఎంతో విశిష్టత ఉంది. త్రిశక్తి స్వరూపిణి నిజస్వరూపాన్ని సాక్షాత్కారింపజేస్తూ శ్వేత పద్మాన్ని అధిష్టించిన దుర్గామాతా తెలుపు రంగు చీరలో బంగారు వీణ, దండ, కమండలం ధరించి అభయముద్రతో సరస్వతీదేవిగా భక్తులను అనుగ్రహిస్తుంది.

## కుమ్మరి మిట్టలో శ్రీ దుర్గమ్మ అమ్మవారి ప్రతిష్ట



**కలువాయి అక్టోబర్ 09 (వార్తాప్రభ)** శరన్నవ రాత్రులలో భాగంగా మండలంలోని కుల్లూరు గ్రామంలో కుమ్మరి మిట్ట ప్రాంగణంలో గురువారం శ్రీ దుర్గమ్మ అమ్మవారిని ప్రతిష్టించడం జరిగింది.అదే విధంగా ప్రతిరోజూ పూజా కార్యక్రమాలు నిర్వహించి అక్కడికి విచ్చేసిన భక్తులకు ప్రతిరోజూ అమ్మవారి తీర్ధ ప్రసాదములు అన్న ప్రధానం చేయబడునని మరియు దుర్గాష్టమి రోజున సామూహిక కుంకుమ పూజా జరుగునని కావున భక్తులు అందరూ విచ్చేసి అమ్మవారి కృపా కటాక్షములు పొందాలని కేకేఎం యూత్ యంగ్ స్టార్ కమిటీ సభ్యులు తెలిపారు

## హిందూపురం ఎంపీని కలిసిన వీరశైవ సంఘ నాయకులు



**హిందూపురం అక్టోబర్ 9 (వార్తా ప్రభ ప్రతినిధి)** హిందూపురం పార్లమెంటు సభ్యుల నివాసంలో హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్థసారథి ని బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా వీరశైవ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యను హిందూపురం పార్లమెంటుసభ్యులకు వివరించారు. వీరశైవ లింగాయత్ /లింగ బలిజ కులస్థులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతులుగా గుర్తించారని, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఉద్యోగ, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు

## వేములపాటిని కలిసిన జనసేన అక్బర్ బాషా



**అనుమసముద్రంపేట అక్టోబర్ 9 (వార్తాప్రభ)** రాష్ట్ర టిడ్కో చైర్మన్ జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ ను ఏఎస్ పేట మండల జనసేన పార్టీ కన్వీనర్ సయ్యద్ అక్బర్ బాషా మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీకో్క చైర్మన్ గా ఎన్నికైన తర్వాత మొదటిసారి నెల్లూరు జిల్లా కు విచ్చేశారు.ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజక వర్గం జనసేన పార్టీ సీనియర్ నేత ఏఎస్ పేట మడల కన్వీనర్ సయ్యద్ అక్బర్ బాషా ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వేములపాటి అజయ్ కుమార్ సేవలు గుర్తించి ఆయనకు మంచి పదవిని పార్టీ అప్పగించిందని తెలిపారు.

## కియారా తో యశ్ రొమాన్స్ పోటీ పడాల్సిందే!





యశ్ కథనాయకుడిగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో పాన్ ఇండియాలో 'టాక్సిక్' చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. 'కేజీఎఫ్' తర్వాత యశ్ నుంచి రిలీజ్ అవుతోన్న సినిమా కావడంతో అంచనాలు పీక్స్ లో ఉన్నాయి. 'టాక్సిక్' ఎలా ఉండబోతుంది? అన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సినిమాని భారీ కాన్వాస్ పైనే తెర కెక్కిస్తున్నారు. నయనతార, కియారా అద్వాణీ, హ్యూమా ఖురేషీ, కరీనా కపూర్ ఇలా బాలీవుడ్ స్టార్లు అంతా భాగమవుతున్నారు. ఇందులో యశ్ కిజోడీగా మాత్రం కియారా నటిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఓ యాక్షన్ షెడ్యూల్ పూర్తి చేసు కుంది. తాజాగా కొత్త షెడ్యూల్ ముంబైలో ప్రారంభించేందుకు రెడీ అవుతున్నారు. దీని కోసం ప్రత్యేకంగా ముంబైలో కొన్ని సెట్లు సిద్ధం చేస్తున్నారు. అందుకోసం కోట్ల రూపాయలు వెచ్చి స్తున్నారు. సన్నివేశాలన్నీ సెట్లలోనే షూట్ చేయాల్సి రావడంతో? ప్రత్యేకంగా వాటిని సిద్ధం చేస్తున్నారు. ఈ నెలఖరు నుంచి షూటింగ్ ప్రారంభమవుతుందని సమాచారం. ఇందులో కియారా–యశ్ లపై కొన్ని కీలక రొమాంటిక్ సన్నివేశాలు చిత్రీకరించనున్నట్లు సమాచారం. ఈ షెడ్యూల్ దాదాపు 45 రోజుల పాటు ఉంటుందిట. అంటే కీలక నటీనటులపై కొన్ని యాక్షన్ ఎపిసోడ్లు కూడా ఈ షెడ్యూల్ లో షూట్ చేస్తారని తెలుస్తోంది. రొమాంటిక్ సన్నివేశాల్లో ఇంతవరకూ యశ్ నటించింది లేదు. నటించినా అవి కేవలం కన్నడ వరకే పరిమితం. 'కేజీఎఫ్' లో ఆ ఛాన్స్ రాలేదు. కానీ టాక్సిక్ లో కియారాతో రొమాన్స్ కి స్కోప్ ఎక్కువగానే ఉంది. లేడీ డైరెక్టర్ అయినా ఈ విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదు. ఇద్దరి మధ్య కెమిస్ట్రీని హైలైట్ చేస్తూ కొన్ని రొమాంటిక్ సీన్స్ రాసారు. వాటికి అనుగుణంగానే షూటింగ్ నిర్వహిస్తారు. సదరు దర్శకురాలు పాన్ ఇండియా మార్కెట్ కి రొమాన్స్ కూడా కీలకంగా భావించినట్లు తెలుస్తోంది. రొమాంటిక్ సన్నివేశాల్లో కియారా చెలరేగుతుంది. ఇప్పటికే ఆమె ఆ తరహా చిత్రాలు చేసింది. హీరోలతో ఇంటిమేట్ సీన్లు..లిప్ లాకులు ఆరంభంలోనే చేసింది. అలాంటి భామతో యశ్ ఇప్పుడు వాటిలో పోటీ పడాల్సిన సమయం వచ్చింది.

## ట్రెండింగ్ లో పవర్ స్టార్.. ట్రెండ్ సెట్ అంటే ఇదే..!





నేను ట్రెండ్ ఫాలో అవ్వను సెట్ చేస్తా ఇది పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ డైలాగ్.. తను చేసే సినిమాలతో యూత్ ఆడియన్స్ ను పిచ్చెక్కించేస్తాడు మన పవర్ స్టార్. అందుకే ఆయన ఫ్యాన్స్ లో యూత్ ఎక్కువ ఉంటారు. ఐతే అనూహ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హ్యాష్ ట్యాగ్ ఎక్స్ లో వైరల్ అయ్యింది. పవన్ కళ్యాణ్ ఇప్పుడు హీరో మాత్రమే కాదు పొలిటీషియన్ కూడా.. ఏపీ డిప్యూటీ సీఎం గా పవన్ తన బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఐతే పవన్ హ్యాష్ ట్యాగ్ ట్రెండ్ అవ్వడానికి ఒక కారణం అయితే బాలీవుడ్ యాక్టర్ పంకజ్ త్రిపాఠి పవన్ మీద ఆసక్తికరమైన కామెంట్స్ చేయడమే అని తెలుస్తుంది. మీర్జాపూర్ తో పాపులారిటీ సంపాదించిన పంకజ్ త్రిపాఠి పవన్ పై తనకున్న అభిమానాన్ని బయట పెట్టారు. రీసెంట్ గా ఒక ఇంటర్వ్యూలో ఆయన పవన్ గొప్ప నటుడని అన్నారు. ఆయన పుస్తకాలు బాగా చదువుతాడు అందుకే ఆయనకు ఎంతో దూర దృష్టి ఉంటుందని అన్నారు. పవన్ గురించి ఇలాంటి విషయాలు తనకు కొందరు దర్శకులు కూడా చెప్పారని పవన్ కళ్యాణ్ కు అన్ని భాషల్లో అభిమానులు ఉన్నారని అన్నారు పంకజ్ త్రిపాఠి. పవన్ హ్యాష్ ట్యాగ్ తో పాటుగా పంకజ్ త్రిపాఠి చేసిన ఈ కామెంట్స్ కూడా పవర్ స్టార్ ఫ్యాన్స్ ని ఖుషి చేస్తున్నాయి. టాలీవుడ్ లో భారీ అభిమాన గళం ఉన్న పవన్ కళ్యాణ్ సినిమా వస్తుంది అంటే ఫ్యాన్స్ లో ఉండే ఆ ఉత్సాహం తెలిసిందే. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఓజీ, హరి హర వీరమల్లు సినిమాల్లో నటిస్తున్నారు. ఓజీ సినిమాలో స్పెషల్ ఎట్రాక్షన్ గా కోలీవుడ్ స్టార్ శింబుతో ఒక సాంగ్ పాడించారని తెలుస్తుంది. సుజిత్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఓజీ సినిమాతో పవర్ స్టార్ పాన్ ఇండియా లెవెల్ లో తన సత్తా చాటనున్నారు. పవన్ హరి హర వీరమల్లు సినిమా మార్చి 28న రిలీజ్ లాక్ చేశారు. పవన్ రాజకీయాల్లో బిజీగా ఉండటం వల్ల సినిమాల మీద అంత ఎక్కువ ఫోకస్ చేయలేకపోతున్నారు. ఆయన ఇచ్చిన డేట్స్ లోనే చకచకా సినిమాలు పూర్తి చేసేలా ప్లాన్ చేసుకుంటున్నారు మేకర్స్. వీరమల్లు, ఓజీ తర్వాత హరీష్ శంకర్ డైరెక్షన్ లో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా కూడా లైన్ లో ఉన్న విషయం తెలిసిందే.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు...

### సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన" ఎమ్మెల్యే సామేలు



**అడ్డగూడూర్: అక్టోబర్ 09 (వార్త ప్రభ)**తుంగతుర్తి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను బుధవారం సీఎం క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

## "శ్రీరాముల కనకయ్య పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు"



**అడ్డగూడూరు: అక్టోబర్ 09 (వార్త ప్రభ )**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం చిర్ర గూడూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీరాముల కనకయ్య బుధవారం మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు మృతిని పార్ధవ దేహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అడ్డగూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందనాద్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఖమ్మంపాటి పరమేశ్, మాజి ఎంపిటిసి కన్నెబోయిన ఎలెందర్ యాదవ్, పోగుల నర్సి రెడ్డి, మెట్టు భాస్కర్ రెడ్డి, చిర్రగూడూరు గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీరాముల నరసయ్య, బంధు మిత్రులు కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవు



**అనంతపురం అక్టోబర్ 9 (వార్తా ప్రభ ప్రతినిధి):**అనంతపురం రెవెన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు అధ్యక్షతన ఆర్డీవో కార్యాలయంలో బుధవారం గర్భస్థ పిండా లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై డివిజనల్ స్థాయి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో వసంత బాబు మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 పైన గ్రామస్థాయి ఆర్గనైజేషన్స్ మరియు గ్రామస్థాయి సమైక్య గ్రూపుల నందు క్షేత్రస్థాయిలోని అంగన్వాడి కార్యకర్తలు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

## పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**అనంతపురం అక్టోబర్ 9 (వార్తా ప్రభ ప్రతినిధి):**పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సూచించారు. బుధవారం అనంతపురం జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ ను నిర్మించుకోండి అనే పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ ను నిర్మించుకోవడం ద్వారా కరెంటు బిల్లులను ఆదా చేసుకోవచ్చున్నారు.

## సరస్వతి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ రోజా దేవి రంగారావు.

**కూకట్ పల్లి,అక్టోబర్9(వార్తాప్రభ):** శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ సుమిత్రానగర్ లోని కనకదుర్గమ్మ దేవాలయం దగ్గర జరిగిన సరస్వతి పూజ మరియు అన్నదాన కార్యక్రమంలో స్థానిక నాయకులు భక్తులతో కలిసి పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. ఈ సందర్భంగా రోజా దేవి మాట్లాడుతూ కనకదుర్గమ్మ దేవాలయం అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భక్తులందరినీ సన్మానించి అమ్మవారి దేవాలయం కి వచ్చిన భక్తుల అందరికీ అలాగే సహకరించిన అందరికీ కూడా అమ్మ ఆశీర్వాదాలు ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**రాయపర్తి అక్టోబర్ 9 (వార్తా ప్రభ)** ఇటీవల కాలంలో రాయపర్తి మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ నానమ్మ మాచర్ల నర్సమ్మ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా ఆమె చిత్రపటానికి పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని, ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య,మండల ముఖ్య నాయకులు :- ఏసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రెంటాల గోవర్ధన్ రెడ్డి, ముద్రబోయిన వెంకన్న, చిర్ర మల్లయ్య, భాస్కర్,మచ్చ కుమారస్వామి, గజవెల్లి రామశేఖర్,పీరాని ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## చేజర్ల శివాలయంలో గాయత్రి యజ్ఞం



**చేజర్ల అక్టోబర్ 09 (వార్తాప్రభ)** శివాలయంలో నవ రాత్రులలో భాగంగా గాయత్రీ యజ్ఞం గురువారం అంగవంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చేజర్ల గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు. దేవీ నవరాత్రులలో దసరా ఉత్సవాలలో భాగంగా యజ్ఞాలు నిర్వహించామని తెలిపారు. ఆ శివుని అనుగ్రహం ఎల్లవేళలా గ్రామం పైన ఉండాలని గ్రామంలోని భక్తులు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారి కృప అందరి మీద ఉండాలని హెూమం నిర్వహించడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాల జనార్దన్ నాయుడు కమలేష్ పువ్వాడీ శ్రీనివాసులు తదితర భక్తులు పాల్గొన్నారు. చూడటానికి అందంగా కన్నుల పండుగగా ఈ యజ్ఞం నిర్వహించారు. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## మహాలక్ష్మి దేవి అలంకారంలో దుర్గమ్మ తల్లి

### భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించాలి- చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి

### చిట్టా లక్ష్మీ నరసింహ శాస్త్రి ని సన్మానించిన కౌన్సిలర్ సంగెపు బుజ్జిబాబు దంపతులు

**జగ్గయ్యపేట అక్టోబర్ 9 (వార్తా ప్రభ)** పట్టణంలోని మార్కండేయ బజార్లో ఏర్పాటుచేసిన దుర్గ అమ్మవారి నవరాత్రులు మండపంలో ఆరవ రోజైన మంగళవారం నాడు దుర్గమ్మ తల్లి లక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. బేతు సాయి ఆధ్వర్యంలోని కమిటీ సభ్యులు అందరూ కలిసి అమ్మవారిని కరెన్సీ నోట్లతో అలంకరించారు. ఉదయం సాయంత్రం సమయాలలో పూజారి సాంబయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గానామృతం బృందం ఆధ్వర్యంలో అనేక రకమైన భక్తి పాటలు పాడి భక్తులను ఆధ్యాత్మిక తన్మయత్వానికి గురి చేశారు. అనంతరం ప్రత్యేక అతిథిగా విచ్చేసిన గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి మాట్లాడుతూ ఎలా పూజించాము అనే దాని కంటే ఎంత భక్తితో పూజించామనే అనేది ముఖ్యమని అన్నారు. భక్తితో తల్లిని కొలిచిన వారికి ఎటువంటి కష్టనష్టాలు రాకుండా అమ్మవారు చూసుకుంటుందని. అమ్మవారిని పూజించినవారు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉంటారని అన్నారు. గానామృతం బృందం వారు ఎంతో చక్కగా పాటలు పాడారని అన్నారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి ని వార్డు కౌన్సిలర్ సంగెపు బుజ్జిబాబు దంపతులు సన్మానించి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం భక్తులందరూ చిట్టా లక్ష్మీ నరసింహ శాస్త్రి ఆశీస్సులు తీసుకున్నారు. విచ్చేసిన భక్తులందరికీ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశారు.





# కాంట్రాక్ట్ కార్మికుల కష్టానికి ప్రతిఫలం!!

■ 5000 రూపాయల బోనస్ చెక్కులు అందజేత ■ సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** కాంట్రాక్ట్ కార్మికుల కష్టానికి ప్రతిఫలం దక్కే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సింగరేణి సీ అండ్ ఎండి బలరాం నాయక్ ఆలోచన విధానం అభినందనీయమని కొనియాడారు రామగుండం రీజియన్ వన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్. ఈ మేరకు బుధవారం ఏరియా పరిధిలో పనిచేస్తున్న సుమారు 641 మంది కాంట్రాక్టు కార్మికులకు ఐదువేల రూపాయల బోనస్ చెక్కులను జి.ఎం. అందజేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ..... సింగరేణి చరిత్రలోనే కాంట్రాక్టు కార్మికులకు దసరా, దీపావళి బోనస్ అందించడం మొట్టమొదటిసారి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు, సింగరేణి అధికారులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో ఘనంగా టిడిపి నాయకులు సుధా జన్మదిన వేడుకలు



**కైకలూరు అక్టోబర్ 9 అక్టోబర్ 9 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం,కైకలూరు మండలం,వరహాపట్నం లో టిడిపి నాయకులు వీరబత్తిన సుధ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. టిడిపి నాయకులు వీరబత్తిన సుధా మాట్లాడుతూ, ఈ పుట్టినరోజు సందర్భంగా నా రాజకీయ గురువు - మాజీ మంత్రివర్యులు - కైకలూరు నియోజకవర్గ పెద్దాయన - శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ సమక్షంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉ ందని పుట్టినరోజు సందర్భంగా నాకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే సమక్షంలో కేక్ కట్ చేసి వారి ఆశీస్సులు తీసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ. కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పి.రాధకృష్ణ,కైకలూరు గ్రామ సర్పంచ్ మేరీ నవరత్నకుమారి - ప్రసాద్, శ్రీహరిపురం సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు,బోడావుల ఎలీషారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఎఫ్.సి.ఎల్. సి.ఎండి.కి విజ్ఞప్తి పత్రం!!

■ స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించండి ■ కంపెనీ సంబంధిత సమస్యలు తక్షణమే పరిష్కరించండి ■ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకుల డిమాండ్



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం ఎరువుల కర్మాగారం (ఆర్.ఎఫ్.సి.ఎల్.) సి.ఎండి.( చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ) శరవనణ్ కి విజ్ఞప్తి పత్రం అందజేసినారు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు. స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించండి అని, కంపెనీ సంబంధిత సమస్యలు అయిన ఎయిర్ పొల్యూషన్, వాటర్ పొల్యూషన్, సౌండ్ పొల్యూషన్ తదితర అంశాలను తక్షణమే పరిష్కరించండి అని విజ్ఞప్తి పత్రంలో కోరినట్లు తెలిపారు. రామగుండం మేయర్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, నాయకులు తిప్పారపు శ్రీనివాస్, స్వామి, తదితరులు కంపెనీ అధికారికి డిమాండ్ లెటర్ అందించారు.

## పారిశుద్ధ కార్మికులకు వస్తువులు పంపిణీ!!

■ విధి నిర్వహణలో జాగ్రత్తలు చాలా అవసరం ■ జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** విధి నిర్వహణలో జాగ్రత్తలు చాలా అవసరం అని రామగుండం నగరపాలక సంస్థ పారిశుద్ధ సిబ్బందికి సూచించారు జిల్లా అదనపు కలెక్టర్, ఆర్.ఎం.సి. పూర్తి అదనపు బాధ్యతల కమిషనర్ అరుణశ్రీ. ఈ మేరకు నగర కార్యాలయంలో పారిశుద్ధ సిబ్బందికి బుధవారం వస్తువులను పంపిణీ చేశారు. చెప్పులు, కొబ్బరి నూనె, సబ్బులు, బెల్లం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... నగరపాలక సంస్థను సుందరంగా, చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేది ముఖ్యంగా పారిశుద్ధ కార్మికులు అని, ఆ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలి అని ప్రభుత్వ సహకారంతో దసరా సందర్భంగా వస్తువులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ పాల్గొన్నారు.

## బొంతు కమలమ్మ ఘన నివాళులర్పించిన బి. సి.నేత "భేరి"



**నాచారం అక్టోబర్ 9 (వార్తా ప్రభ ప్రతినిధి):** మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తల్లి , చర్లపల్లి కార్పొరేటర్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు బొంతు శ్రీదేవి యాదవ్ అత్తమ్మ బొంతు కమలమ్మ దశదిన కర్మ కార్యక్రమం చర్లపల్లి డివిజన్ శ్రీ కృష్ణ కన్వేషన్ హాల్ లో జరిగింది . ఈ కార్యక్రమంలో జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ .కృష్ణయ్య, బి.సి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్, వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, అందేలా కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బేరి రామచందర్ యాదవ్ గారు కీర్తిశేషులు బొంతు కమలమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఆమెకు ఘన నివాళులు తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొంతు వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున బీసీ సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు బొంతు కమలమ్మకు శ్రద్ధాంజలి తెలిపారు.



## పరిగి ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు ఉచిత అన్నదాన కార్యక్రమం

**హిందూపురం అక్టోబర్ 9 (వార్తా ప్రభ ప్రతినిధి)** హిందూపురం నియోజకవర్గం పరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు ఉచిత హెల్త్ చెకప్ కార్యక్రమంలో భాగంగా బుధవారం 110 మంది గర్భిణీ స్త్రీలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 2018 సంవత్సరం నుండి గర్భిణీ స్త్రీలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం దేవుడిచ్చిన వరంగా భావిస్తున్నాను అని దివ్య ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మరియు బిజెపి నాయకులు, పరిగి వేణుగోపాల్ రావు అన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి- శాసనసభ్యులు గాంధీ





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 9 (వార్తాప్రభ):** వివేకానంద నగర్ డివిజన్ పరిదిలోని సుమిత్ర నగర్ కాలనీ లో గల శ్రీ కనకదుర్గమ్మ అమ్మ వారి దేవాలయంలో దసరా పర్వదినం సందర్భంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ దుర్గాదేవి అమ్మవారి పూజ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పీఏసీ చైర్మన్ గాంధీ అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి సతీమణి శ్యామల దేవి,కుమారుడు పృథ్వి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,శాంతి సౌభాగ్యలతో జీవించాలని పీఏసీ చైర్మన్ గాంధీ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మాధవరం రామారావు,నాయినేనీ చంద్రకాంత్ రావు,మన్నే కృష్ణ ,ఏకాంత్ గౌడ్,అల్లం మహేష్,క్రాంతికుమార్,విక్రమ్ కుమార్ సూర్య రెడ్డి,గోపి చారీ, రవీందర్,నరేష్,పరమేష్ మరియు కాలనీ వాసులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య ప్రజలను గాలికి వదిలేసింది

### - బారాస నేత రవీందర్ యాదవ్ ఆగ్రహం



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 9 (వార్తాప్రభ):** సమాజం బాగుండాలని శ్రమించే పారిశుద్ధ్య కార్మికులు తెలంగాణ అతిపెద్ద పండుగ బతుకమ్మ, దసరాను సంతోషం జరుపుకోవాలని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా స్థానికంగా ఉన్న పలువురు పారిశుద్ధ్య మహిళా కార్మికులకు ఉచితంగా చీరలను అందజేశారు. హైదరాబాద్ ప్రజలు సంతోషంగా ఉంటున్నారంటే దాని వెనుక పారిశుద్ధ్య కార్మికుల కష్టం ఎంతో ఉందని కొనియాడారు. కార్మికులకు గత ప్రభుత్వ పాలనలో కేసీఆర్ అండగా నిలిచారన్నారు. వారికి ప్రభుత్వం తరుపున సహాయ సహకారాలు అందించి ఉన్నతంగా ఉంచే ప్రయత్నం చేశారని రవీందర్ యాదవ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో కార్మికులే కాదు సకల జనులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. గెలువక ముందు ఓ మాట.. గెలిచాక మరో మాట అన్నట్లుగా కాంగ్రెస్ నేతల తీరు ఉందని ఎద్దేవా చేశారు. మూసీ పేరుతో ఎంతో మంది పేదల పొట్టగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ ను ప్రపంచ నగరంగా మారిస్తే .. నేడు కాంగ్రెస్ పార్టీ విధ్వంసం చేస్తూ అరాచకపాలనను కొనసాగిస్తుందన్నారు. ప్రతి ఏటా భారాస ప్రభుత్వం బతుకమ్మ చీరలను అందజేసిందన్నారు. మహిళలకు ప్రభుత్వం తరుపున చిన్న కానుకగా కేసీఆర్ ఇచ్చారన్నారు. పేద వర్గాల జీవితాల్లో పండుగ నాడు వెలుగులు నింపేలా కేసీఆర్ పాలన ఉండేదని గుర్తు చేసుకున్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య ప్రజలను గాలికి వదిలేసిందని రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## శిల్పారామం లో ఆకట్టుకుంటున్న సాంస్కృతిక కార్యక్రమాలు,చేనేత చీరల ప్రదర్శన



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 9 (వార్తాప్రభ):** మాదాపూర్ లోని శిల్పారామం లో సారీస్ అఫ్ ఇండియా బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు ఎంతగానో సందడిగా జరుగుతున్నాయి. కొత్తగూడెం నుండి విచ్చేసిన కూచిపూడి నాట్య గురువర్యులు సీత ప్రసాద్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో మామవతు శ్రీ సరస్వతి, కృష్ణ జనన శబ్దం,పుష్పాంజలి, జగదానంద,శివాష్టకం, నవదుర్గ స్తోత్రం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ డాన్స్ విభాగం విద్యార్థులు గౌతమ్ మహేశ్వర్,భార్గవి, స్నేహ, స్వాతి,రమ్య సాహితి, త్రైలోక్య,మౌనిత సాహూ, శరత్ కుందూ కళాకారులూ అలరిపు,నరసింహన్,తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి సందర్శకులతో ఆడుకున్నారు. చేనేత చీరలు మహిళలను ఆకట్టుకుంటున్నవి.



## ఘనంగా ప్రదీప్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వలిగొండ:అక్టోబర్ 9 (వార్తా ప్రభ ప్రతినిధి)** మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన ఇందుర్ విద్యా సంస్థల చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు కందుల భాస్కర్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం టేకులసోమరంలోని సాధన మానసిక వికలాంగుల సంస్థలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలేపాక విష్ణు, శివశంకర్,పవన్,మనోజ్,అరుణ్,తదితరులు పాల్గొన్నారు.



# రిఫ్రెషర్ శిక్షణతరగతులు ప్రారంభం



**జి.కొండూరుఅక్టోబరు 9 (వార్తాప్రభ) :** రాష్ట్రీయ గ్రామ స్వరాజ్య అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కమ్యూనిటీ హాల్ లో ఏపిఎస్ఐఆర్ డిపిఆర్ ఆధ్వర్యంలో మండలంలోని 22 గ్రామ పంచాయతీల ఉపసర్పంచ్ లు, ఇద్దరు వార్డు సభ్యులకు రిఫ్రెషర్ శిక్షణతరగతు లు బుధవారం ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరిగే శిక్షణతరగతులలో పారిశుధ్యము, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, జిపిడిపి స్క్రూటీని మరియు స్ట్రీట్ లైటింగ్ తదితర అంశాల పై రిసోర్స్ పర్సన్ లు అవగాహనకల్పి స్తారు. కోర్స్ డైరెక్టర్ గా మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రామకృష్ణ నాయక్, అసిస్టెంట్ కోర్స్ డైరెక్టర్ గా విస్తరణ అధికారి కె.శ్రీనివాసరావు వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ ప్రశాంగించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సీనియర్ న్యాయవాది జ్యోత్స్న భౌతికకాయానికి మల్లాది విష్ణు నివాళులు



**విజయవాడ, అక్టోబరు 9 (వార్తాప్రభ) :** రాజస్థాన్ లో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ సతీమణి గుళ్ళపల్లి జ్యోత్స్న భౌతిక కాయానికి సీతారాంపురం కడియాల వారి వీధిలోని స్వగృహంలో బుధవారం వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ ఆరోగ్యం గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మల్లాది విష్ణు మాట్లాడుతూ.. బస్సు ప్రమాద ఘటన దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ప్రమాదంలో మిగతా న్యాయవాదులు, వైసీపీ లీగల్ సెల్ సభ్యులు క్షేమంగా బయటపడటం సంతోషమే అయినా.. జ్యోత్స్న మృతి తీరని లోటని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ఆమె నిరంతరం కృషి చేశారని చెప్పుకొచ్చారు. జ్యోత్స్న మృతి కుటుంబసభ్యులకే కాక సమాజానికి తీరని లోటు అని అభిప్రాయపడ్డారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి తరపున, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట కార్పొరేటర్ కుక్కల అనిత రమేష్, ఒగ్గు గవాస్కర్, రెడ్డి, కృష్ణవేణి ఉన్నారు.

# విద్యార్థులకు కు చదువు చిత్రలేఖనం రెండూ అవసరమే



**పెడన,అక్టోబరు 9 (వార్తాప్రభ)** :విద్యార్థులు చదువుతోపాటు చిత్రలేఖన వంటి అంశాల్లో శిక్షణ పొందినప్పుడు మానసిక వికాసం ఆత్మసంతృప్తి కలుగుతుందని స్టార్ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు పేర్నేటి శ్రీరామ్ తెలిపారు. మచిలీపట్నం ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకుని బుధవారం జిల్లాస్థాయి చిత్రలేఖన పోటీలు స్థా నిక ఏపీ టీ ఎఫ్ భవనం లో మచిలీపట్నం ఆర్ట్ అకాడమీ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు అయి-ఎనా బహుమతి ప్రధానోత్సవం లో ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ లలిత కళల లో ప్రావీణ్యం సంపాదించినప్పుడు మానసిక ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. మచిలీపట్నం ఆర్ట్ అకాడమీ వ్యవస్థాపకులు బిఎస్వి రమేష్ మాట్లాడుతూ మచిలీపట్నంలో చిత్రలేఖనానికి సంబంధించి పలు పోటీలు నిర్వహణకు శిక్షణ ఇవ్వటానికి సంసిద్ధంగా ఉన్నామని ఈ అవకాశాన్ని పిల్లలు తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని కోరారు. విజేతలకు బహుమతులు అంద జే సా రు. పాల్గొన వారి అందరికీ, ప్రశంసా పత్రాలు బహుమతులు అంద జే సా రు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంబటిపూడి సుబ్రహ్మణ్యం ఆర్ట్ అకాడమీ సభ్యులు ఉమ్మిటి విద్యార్థి తదితరులు పాల్గొన్నారు..

# చదువులు తల్లి సరస్వతి దేవి అవతారంలో దర్శనం





**కంకిపాడు,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు పరిసర గ్రామాలలోని దేవాలయాలలో దేవీ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. కంకిపాడు గంగా పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో వివిధ రకాల పువ్వులతో సరస్వతి దేవి అలంకరణ చేశారు. పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్, టిడిపి నాయకులు తుమ్మల చంద్రశేఖర్ (బుడ్డి) అమ్మవారిని దర్శించుకొని వేద పండితులు ఆశీర్వచనాలు తీసుకున్నారు. కమిటీ సభ్యులు, కూటమి నాయకులు సాదరంగా ఆహ్వానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఉప్పలూరు బీసీ కాలనీలో దుర్గా నవరాత్రుల్లో భాగంగా సరస్వతీ దేవి అలంకరణతో భక్తులతో పూజలు అందుకున్నారు భవాని గురుస్వామి కొండవీటి శివయ్య పూజలు నిర్వహించి భక్తులకు కింత ప్రసాదాలు అన్ని చేశారు. కోలవెన్ను వైసీపీ నాయకులు నక్క శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రులలో భాగంగా మూలా నక్షత్రం సరస్వతి దేవి అవతారంలో అమ్మవారికి పూజలు నిర్వహించి చిన్నారులకు పెన్నులు,పుస్తకాలు పంపిణీ చేశారు.

# 38 ద్విచక్ర వాహనాల దొంగలించిన దొంగ అరెస్ట్





**కంకిపాడు,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లాలోని భారీ మొత్తంలో ద్విచక్ర వాహనాలను దొంగలించిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 38 బైకులు స్వాధీనం చూసుకొని అరెస్టు చేసినట్లు కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావు తెలిపారు. మండల కేంద్రమైన కంకిపాడు పోలీస్ స్టేషన్ వద్ద బుధవారం చోరీకి పాల్పడిన వ్యక్తిని, స్వాధీనం చేసుకున్న బైకులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ గంగాధర్ రావు, డి. ఎస్. పి సి.హెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు చోరీలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో కంకిపాడు సీఐ మురళీకృష్ణ, ఎస్.ఐ సందీప్ పునాదిపాడు బొప్పన ఆయిల్ చెరువు వద్ద విస్తృతంగ వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా ఒక ద్విచక్ర వాహనంపై వెళ్తూ పోలీసులు చూడగానే పారపోవడానికి ప్రయత్నించగా అతని అదుపులోకి తీసుకొని విచారించగా అతను ఇచ్చిన సమాచారం మరియు సిసి ఫుటేజ్ కెమెరాలను పరిశీలించగా బైకులు దొంగతనానికి పాల్పడుతున్నట్లుగా గుర్తించి, ఇతను వెనక ఇంకా ఎవరైనా ఉన్నారా అని కోణంలో దర్యాప్తు నిర్వహించామన్నారు, ఇతను వద్ద ఉన్న మూడు తాళాలతో రద్దీగా ఉన్న ప్రాంతాలు రైల్వే స్టేషన్, బస్టాండ్, పార్క్ హాస్పిటల్స్ వద్ద చోరీలకు పాల్పడుతున్నట్లుగా తెలిపారు. పెదపారుపూడి మండలం వెంట్రుప్రగడ గ్రామానికి చెందిన అప్పికట్ల రాజీవ్, అలియాస్ కెరీ విలాసాలకి అలవాటు పడి, సులభ సంపాదన కోసం చోరీలు చేస్తున్నాడు. ఇతను వద్ద నుంచి రూ 20 లక్షలు విలువచేసే సుమారు 38 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 8 మండలాల్లో కంకిపాడు, చల్లపల్లి, గన్నవరం, గుడివాడ రూరల్, పామర్రు, తోట్లవల్లూరు, ఉయ్యూరు టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగలించబడిన 38 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. నిందితున్ని రిమాండ్ విధించి కోర్టులో ప్రవేశపెడుతున్నామన్నారు, డి. ఎస్. పి ,సీ.ఐ, పర్యవేక్షణలో అత్యంత చాకచక్యంగా తక్కువ రోజుల్లో బైకు దొంగతనాల కేసును చేదించిన ఎస్. ఐ డి. సందీప్ ని అభినందించి రివార్డును అందజేశారు. సహకరించిన సిబ్బంది కె.చంద్రబాబు, పిఎస్ఎన్ మూర్తి, ఎస్ బి బాజీ బాబు, ఎం. వీరాంజనేయులు, ఎన్.దిలీప్ కుమార్, వి ఎన్ పిలై, జి మొరార్జీ లకు అభినందించి రివార్డులు అందజేశారు.

# భవానీల పాలిట ఆపద్బాంధవుడు పుట్టగుంట సతీష్ కుమార్





**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం బొమ్ములూరులో కొనసాగుతున్న పారిశ్రామిక వేత్త పుట్టగుంట సతీష్ కుమార్ ఏర్పాటు చేసిన అన్నదాన శిబిరంకు సుదూర ప్రాంతాల నుంచి విజయవాడ ఇంద్రకీలాద్రీకి వెళుతున్న భవానీ భక్తులు సేద దీరడంతో పాటు, 24 గంటలు ఆహారం సమకూర్చేలా వరసగా 15వ ఏడాది శిబిరం ఏర్పాటు చేశారు. పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్ కుమార్ ..కాలినడకన వస్తూ పాదాలకు బొబ్బలు రావడంతో వారికి స్వయంగా పుట్టగుంట సతీష్ కుమార్ సపర్యలు చేశారు. బుధవారం రాత్రి శిబిరంలో లయన్స్ క్లబ్ గవర్నర్ గద్దె శేషగిరిరావు, శ్రీనివాసరెడ్డి , పుట్టగుంట కుమారుడు ఆతీష్ తదితరులు పాల్గొని తమ సేవలందించారు.

# గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి





**కంకిపాడు,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** గ్రామం అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులు కృషి చేయాలని పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన కంకిపాడు లోని మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కార్యచరణలో భాగంగా ప్రజాప్రతినిధులు అధికారులకు రెండు రోజుల శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా బోడే ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, వీధిలైట్లు సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు, పన్నులు వసూలు పూర్తిస్థాయిలో వసూలు అవ్వాలని సూచించారు. గ్రామాలను రోడ్లు అభివృద్ధి, మౌలిక వసతులు కల్పనకు నా వంతు కృషి ఎప్పుడు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నేరుసు రాజ్యలక్ష్మి, ఎంపీడీవో అనూష, వివిధ పంచాయతీల సర్పంచులు వార్డు నెంబర్లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ వైఫల్యం వల్లే అభివృద్ధికి తమపై ఒత్తిడి

● మంత్రి సుభాష్ ● అందరితో చర్చించి ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక ● మాజీ మంత్రి యనమల



**కాకినాడ, అక్టోబరు 9 (వార్తాప్రభ) :** గత వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచక అవినీతి వల్ల అభివృద్ధిలో వెనక పడడంతో కొత్తగా వచ్చిన తమ కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఎంతో ఆశలు పెట్టుకున్నారని అందువల్లే వేగంగా అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నారని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చెప్పారు. బుధవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికలపై ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కూటమి నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా ఉమ్మడి గోదావరి జిల్లాతో పాటు కాకినాడ జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముందుగా మాజీ మంత్రి యనమల రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై చర్చించామని దీనికి ప్రతి నియోజకవర్గంలో ఆ ఎమ్మెల్యే బాధ్యత వహించి పట్టబద్రుల జాబితాను సిద్ధం చేయాలని సూచించామన్నారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని దాన్ని గాడిలో పెట్టేందుకు అనేక రకాల అవస్థలు పడుతున్నామన్నారు. సమస్యలు అధికంగా ఉన్నా హామీలు అమలులో ముందుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంకా నిధులు రావాలని వాటిని వచ్చిన నాటి నుంచి రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రజలు అర్థం చేసుకొని అంత వరకు ఓపిక పట్టాలని సూచించారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఆంధ్ర ముందు ఉండాలనే కూటమి లక్ష్యంగా ఆయా నేతలు పనిచేస్తున్నారని యనమల చెప్పారు. గడచిన ఐదేళ్ల టీడీపీ హయాంలో 10.2% ఆర్థిక అభివృద్ధి ఉండగా అది కాస్త గడిచిన ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం కాలంలో మైనస్ నాలుగు శాతానికి పడిపోయిందని యనమల ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క ఆ వైసీపీ పార్టీ వారే బాగుపడ్డారని ప్రజల మాత్రం అప్పులు ఊబిలో కూరుకుపోయారని యనమల చెప్పారు. మంత్రి సు-భాష్ మాట్లాడుతూ అరాచక వైసీ ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి సాధించలేదని తమ ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని ఆ అభివృద్ధి వేగంగా జరగాలని వారు కోరుకంటున్నారని చెప్పారు. పట్టభద్రులను ఓటరుగా నమోదు చేయాలని సుభాష్ సూచించారు. అందరు కలిసి పట్టభద్రుల ఎన్నికకు అభ్యర్థిని ఎంపిక చేస్తామని మంత్రి సుభాష్ తెలిపారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, వరుపుల సత్యప్రభ, నాయకులు చిక్కాల రామచంద్రరావు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఏసుదాసు, చప్పిడి వెంకటేశ్వరరావు, రామదేవు సీతయ్య దొర, ఎండి జహీరుద్దీన్ జిలాని, పెంకె శ్రీనివాస్ బాబా, కటకంశెట్టి బాబి తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా బెజవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న మంత్రి నారా లోకేష్

**విజయవాడ,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనక దుర్గ అమ్మవారిని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఏడో రోజు మూలా నక్షత్ర శుభముహూర్తాన సరస్వతీ దేవి అలంకారంలోని కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ప్రత్యేక జ్ఞాపికను, తీర్థప్రసాదాలను అందించారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, సిరిసంపదలు, సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా మంత్రి కాంక్షించారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దంపతులు, మంత్రి నారా లోకేష్, సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్ లకు ఆలయ అధికారులు, వేద పండితులు ఘనస్వాగతం పలికారు. చంద్రబాబునాయుడు కుటుంబ సభ్యుల రాకతో ఆలయ పరిసరాల్లో సందడి వాతావరణం నెలకొంది.

# సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన బాలత్రిపుర సుందరి



**కోడూరు, అక్టోబరు 9 (వార్తాప్రభ) :** శ్రీదేవి శరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు బుధ వారం లింగారెడ్డి పాలెం గ్రామంలో వేయించేసి ఉన్న శ్రీ గోకర్ణేశ్వర స్వామి సమేత బాల త్రిపుర సుందరి అమ్మవారు సరస్వతి దేవిగా దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలు భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# భక్తి ప్రపత్తులతో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు



**కోడూరు,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కోడూరు లోని పలు దేవాలయాలలో అమ్మవార్లు సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కోడూరు కనకదుర్గమ్మ ఆలయం వద్ద, నరసింహపురం రామాలయం వద్ద, బుధవారం అమ్మవారి జన్మ నక్షత్రం కావడంతో విద్యార్థులు కుంకుమ పూజలు నిర్వహించారు. పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పలకలు పంపిణీ చేశారు. భక్తులు భారీగా తరలి వచ్చి అమ్మవారిని దర్శించారు.

# సరస్వతి దేవి పూజా కార్యక్రమం



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** ఈరోజు కానుమోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మూలా నక్షత్రం సరస్వతి దేవి పూజా కార్యక్రమాన్ని దాత కళ్ళే పల్లి నారాయణరావు లక్ష్మి దంపతులచే పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగిది. తదుపరి స్వీట్లు పంచి పెట్టిరు. ఈ కార్యక్రమానికి దన్నే దుర్గారావు, నూకల గంగాధరరావు, అంబల్ల రంగారావు, కుటుంబరావు, ఏసుబాబు, రామలక్ష్మి, దుర్గ జయలక్ష్మి, శివలక్ష్మి, విద్యార్థినులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవిగా అమ్మవారు



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** దసరా శరన్నవ రాత్రుల మహోత్సవంలో భాగంగా 7 వ రోజు బుధవారం హనుమాన్ జంక్షన్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో అమ్మవారు సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం నందు కనుల పండగగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పుస్తకాలు, పెన్నులు, పలకలు ఆలయ ఫౌండర్ ట్రస్టీ కాకాని బాబు అరుణ దంపతులు ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థినీ, విద్యార్థులను వారి తల్లదండ్రులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రానికి శరన్నవరాత్రులలో ఎంతో విశిష్టత ఉందనీ,అందుకే అశ్వయుధ శుద్ధ సప్తమి నాడు చదువుల తల్లిగా కొలువుదీరే సరస్వతీ దేవిని దర్శించుకునేందుకు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారని దేవాలయ అర్చకులు చక్రావధానుల సీతారామానుజాచార్యులు అన్నారు. అమ్మవారిని సరస్వతి దేవి అలంకరణలలో పూజించడం వల్లన విద్య, కళలో నైపుణ్యం రాణిస్తారని, మూలా నక్షత్రం వలన చదువుల తల్లి సరస్వతి దేవిగా భక్తులు అందరూ కొలుస్తారన్నారు.

# అట్టహాసంగా యూత్ ఐకాన్ "తులసీబాబు" పుట్టినరోజు వేడుకలు..






**గుడివాడ,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** స్థానిక ఏలూరు రోడ్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం -ప్రజావేదిక నందు టీడీపీ నాయకులు, ఎయిర్పోర్ట్ అభివృద్ధి కమిటీ మెంబర్ కామేపల్లి తులసీబాబు జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి వేణుగోపాల్, జగన్మోహనరావు, పెద్ది శ్రీకాంత్, నిమ్మగడ్డ సత్యసాయి, కడియాల గణేష్, పంచకర్ల మహేష్, గడ్డం ప్రకాష్ దాస్, సూరిబాబు, ఉపేంద్ర, శ్రీరామ్, ప్రసాద్, పాపారావు, ఇస్సాక్, క్రాంతి, వంశీ, అరవింద్, యువజిత్ తదితరులు పాల్గొన్నారు.

**11వ వార్డు టీడీపీ ఇంచార్జి సయ్యద్ జబిన్ సారధ్యంలో.. :** కామేపల్లి తులసి బాబు పుట్టినరోజు సందర్భంగా బుధవారం 11వ వార్డు టీడీపీ ఇంచార్జి సయ్యద్ జబిన్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ నందు అన్నదానం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుడివాడ మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ లు పాల్గొని కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇబ్రహీం, దేవాది నాగేశ్వరరావు, సాయన రాజేష్, షేక్ మోబీన్, కోడూరు ప్రభు, రెడ్డి షణ్ముఖ, రెడ్డి అప్పారావు, నూర్ అహమద్, రసూల్, సయ్యద్ మొబీన్, శేషు, తోట యేసు బాబు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

**నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్ సౌజన్యంతో.. :** బుధవారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్ సహకారంతో తెలుగుదేశం పార్టీ నాయకులు గన్నవరం విమానాశ్రయం అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కామేపల్లి తులసిబాబు పుట్టినరోజు సందర్భంగా శాంతి వృద్ధాశ్రమం లోని వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, జాజుల తాతారావు, కుంభం నాగమణి, బోనం గోపిక, కంతేటి హరిబాబు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

**ఫ్రెండ్స్ ప్రోగ్రెసివ్ ఫ్రెండ్ కన్వీనర్ డిఆర్బీ ప్రసాద్ ఆధ్వర్యంలో.. :** ఫ్రెండ్స్ ప్రోగ్రెసివ్ ఫ్రెండ్ ఆధ్వర్యంలో కామేపల్లి తులసిబాబు పుట్టినరోజు వేడుకలను ఏ జీ కే సమీపంలోని అన్నా క్యాంటీన్లో ఘనంగా నిర్వహించిరు. ఈ సందర్భంగా ఎఫ్.పి.ఎఫ్ కన్వీనర్ డిఆర్బీ ప్రసాద్, నవభారత్ కాదు స్టోర్ అధినేత సయ్యద్ గఫార్ లు బర్త్ డే కేక్ కట్ చేసి.. అనంతరం పేదలకు భోజనం టోకెన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెసిసి క్లబ్ నేతలు తాడిపత్రి శ్రీనివాస్, భారత్ వికాస్ పరిషత్ నేత ఉరిటి రామారావు, భారత్ వికాస్ పరిషత్ నేత రూప్ చంద్ జైన్, రోటరీ క్లబ్ నేత గొల్లపల్లి కిరణబాబు, కాన్వెంట్ అసోసియేషన్ నేతలు పీవీవి భాను శంకర్రావు, నవజీవన్ రామకృష్ణ, స్వచ్ఛంద సంస్థల నేతలు పుట్టి హరికుమార్, బోనం గోపిక, జాజులు తాతారావు, చుండి మహేష్ కుమార్, కోవెల కారు సూరిబాబు ఆరీఫ్ మోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# సకల విద్యలకు మూలమైన శ్రీ సరస్వతి అమ్మవారి దీవెనలు ప్రజలందరిపై ఉండాలి : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- గుడివాడ శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో.. శ్రీ సరస్వతీ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..
- చిన్నారులకు పుస్తకాలు,పలకలు అందించి.. స్వయంగ అక్షరాభ్యాసాలు చేయించిన ఎమ్మెల్యే రాము






**గుడివాడ,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** ప్రజలందరిపై సకల విద్యలకు మూలమైన శ్రీ సరస్వతి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని.. అమ్మవారి దీవెనలతో చిన్నారులు, యువత చక్కటి విద్యార్థులతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా గుడివాడ శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న శ్రీ సరస్వతి ప్రజల్లో ఎమ్మెల్యే రాము బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టు వస్త్రాలు, చిన్నారులకు అందించే పుస్తకాలు, పెన్నులు, పలకలను శిరస్సుపై ఉంచుకొని దేవాలయం చుట్టూ ప్రదక్షణలు చేసిన ఎమ్మెల్యే రాము.. పూజా కార్యక్రమాలు నిర్వహించి శ్రీ సరస్వతి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే రాము.. పలువురు చిన్నారులకు తన చేతులతో స్వయంగా అక్షరాభ్యాసాలు చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, దేవస్థాన ఈవో కె.వి. గోపాలరావు, జనసేన పార్టీ ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు వసంతవాడ దుర్గారావు, పొట్లూరి కృష్ణారావు, పంద్రాజు సాంబయ్య, వడ్డాది నాగరాజు, తెలు శ్రీను, మిక్కిలినేని రమేష్, గడ్డం ప్రకాష్ దాస్, ఏలూరి వీరయ్య మరియు పెద్ద సంఖ్యలో భక్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

**కన్యకా పరమేశ్వరీ అమ్మవారి దేవస్థానంలో ఆర్డీఓ బాలసుబ్రహ్మణ్యం.. :** గుడివాడ శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో మూల నక్షత్రం పర్వదిన సందర్భంగా శ్రీ సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ క్రమంలో నిర్వహించిన సరస్వతి అమ్మవారి పూజల్లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఆర్.డి.ఓ బాలసుబ్రమణ్యం మరియు కుటుంబ సభ్యులు.. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

**శ్రీ వీర బ్రహ్మేంద స్వామి వారీ దేవస్థానంలో.. :** సరస్వతీ ! నమ-స్తుభ్యమంటూ....పెద్ద సంఖ్యలో బాలబాలికలు ముక్త కంఠంతో చేసిన ప్రార్ధనలు, పూజలతో శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థాన ప్రాంగణం కిటకిటలాడింది. దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మూలా నక్షత్రమైన బుధవారం సరస్వతి అలంకారంలో అమ్మవారిని దర్శింపచేశారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలకు చెందిన బాలబాలికలతో సరస్వతీ దేవి పూజలు నిర్వహింపజేసారు. విశ్వ బ్రాహ్మణ సంఘీయులు జుజ్జూరి శ్రీనివాసరావు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవస్థాన కమిటీ ప్రతినిధులు రాచకుళ్ల సురేష్ బాబు, యలవర్తి కోటేశ్వర రావు, పులివర్తి రాజారావు, అమృతలూరి పిచ్చేశ్వర రావు, ఆముదాల గోపి, తీర్ధనాల నారాయణ, విశ్వబ్రాహ్మణ సంఘీయులు పాల్గొన్నారు.

**కుదరవల్లీ (నందివాడ మం॥) శివాలయంలో.. :** బుధవారం కుదరవల్లి గ్రామంలో గల శివాలయంలో సరస్వతి అలంకరణతో అమ్మవారు దర్శనమిచ్చారు.. అమ్మవారిని దర్శించుకున్న కుదరవల్లి టిడిపి పార్టీ ప్రెసిడెంట్ (మాజీ) సర్పంచ్ మసి ముక్కు వేణుగోపాల్ రావు సరస్వతి దేవి అవతారం మిచ్చిన అమ్మవారు ఎల్లవేళలా విద్యార్థినీ విద్యార్థులకు అమ్మవారు దీవించి ఆశీర్వదించాలని కోరుతూ అనంతరం ఆలయకమిటీ సభ్యుల ఏర్పాటు చేసిన పెన్నులు, పుస్తకాలను ఆలయకమిటీ సభ్యులు వేణు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు.

# శ్రీ లంకమ్మ అమ్మవారి దేవస్థానం (అవనిగడ్డ) లో భక్తబృందం ఆధ్వర్యంలో చండీహోమం, అన్నసమారాధన..

- ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ దంపతులకు
- అమ్మవారీ శేష వస్త్రాలు సమర్పించిన ఈఓ యార్లగడ్డ వాసు..

**గుడివాడ,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** దివిసీమ దైవంగా భాసిల్లుతున్న అవనిగడ్డ గ్రామ దేవత శ్రీ లంకమ్మ అమ్మవారి దేవస్థానంలో చండీహోమం జరిగింది. శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని బుధవారం మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ లంకమ్మ అమ్మవారి భక్తబృందం ఆధ్వర్యంలో చండీహోమం, అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్ -సాయి సుప్రియ దంపతులు, ఎమ్మెల్యే కుమార్తె శీలం కృష్ణప్రభ -అశ్విన్ కుమార్ దంపతులు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ -రాఘవ దంపతులు అమ్మవారిని దర్శించుకుని పూజలు జరిపించుకుని చండీహోమం నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీలంకమ్మ అమ్మవారి భక్త బృందం ఆధ్వర్యంలో వేలాదిమంది భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవస్థానం ఈఓ యార్లగడ్డ శ్రీనివాసు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు,



లంకమ్మ అమ్మవారి భక్తబృందం ప్రతినిధులు పాల్గొన్నారు. పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ దంపతులకు అమ్మవారీ శేష వస్త్రాలు సమర్పించినారు.

# అబ్బిరెడ్డి రామదాసు చెడి తాలింఖానా 169వ వార్షికోత్సవ సన్నాహక ప్రదర్శన

**అమలాపురం ,అక్టోబరు 9 (వార్తాప్రభ) :** మహిపాల వీధి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ఈరోజు అబ్బిరెడ్డి రామదాసు చెడి తాలింఖానా గురువు అబ్బిరెడ్డి మల్లేష్ ఆధ్వర్యంలో చెడి తాలింఖానా సన్నాహక ప్రదర్శన చేశారు . యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని చెడి తాలింఖానాలో భాగమైన కర్రసాము, కత్తిసాము, మెనుబాణం, బంతుల కర్రలు,బంతుల తాళ్లు,లేడి కొమ్ములు, మార్వాడి కొమ్ములతో విన్యాసాలు ప్రదర్శించారు, మల్లేష్ కళ్ళకు గంతలు కట్టుకుని ఒక మనిషి పొత్తికడుపు మీద అరటికాయలు, బీరకాయలు, సొరకాయలు, దోసకాయలు, కొబ్బరికాయలు ఒక్క వేటుతో



నరికి ఈ విద్యను చేసి చూపించారు.ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ మా ముత్తాత ఈ చెడీ-తాలింఖానా వీర విద్య ఆది గురువు అన్నారు అమలాపురం పట్టణం మహిపాల వీధికి చెందిన రైతుబిడ్డ కీ" శే" శ్రీ అబ్బిరెడ్డి రామదాసు (1వ తరం) 1856 లో ఈ వీరవిద్యకు అంకురార్పణ చేసి. తాను నేర్చుకున్న విద్యను ఎందరికో తర్ఫీదు ఇచ్చారు, తరువాత మా తాతగారు అయిన కీ" శే" శ్రీ అబ్బిరెడ్డి నరసింహారావు, (2వ తరం) తన తండ్రి ఆశయాలుకు అనుగుణంగా ఈ విద్యను ప్రోత్సహిస్తూ ఈ ఉత్సవాలను దిగ్విజయంగా ముందుకు కొనసాగించారు. అలాగే ఈ చెడీ-తాలింఖానా విద్యని మా నాన్న కీ" శే" ఆంధ్రరత్న శ్రీ అబ్బిరెడ్డి రామదాసు(3వతరం)కి వారసత్వంగా నెర్పించారు. ఆయన ఈ అరుదైన వీర విద్యను ప్రదర్శిస్తూ దాదాపు ఐదున్నర దశబ్దాలు(అర్థ శతాబ్దం) పాటు చెడీ-తాలింఖానా ఉత్సవాల ఖ్యాతిని పెంపొందించుతూ ఈ వీర విద్యకు తగిన గుర్తింపు తీసుకువచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాముఖ్యం పొంది ఆంధ్రరత్న బిరుదుని కూడా సొంతం చేసుకున్నారు.ఎన్నో ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ విద్యని ప్రస్తుతం నేను(4వ తరం) వారసత్వంగా నేర్చుకుని అమెరికా లో ఉంటున్న ప్రతి సంవత్సరం దసరాకి వచ్చి వీర విద్య ప్రదర్శించి ఈ ఉత్సవాలు దిగ్విజయంగా కొనసాగిస్తున్నానన్నారు. . ప్రస్తుతం 169 వ వార్షికోత్సవ విజయదశమి ఉత్సవాలు అక్టోబర్ 12న ప్రదర్శింపబడతాయన్నారు .ఈ కార్యక్రమంలో మహిపాల వీధి పెద్దలు, యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యావరణ హితం అనేది పరిశ్రమల బాధ్యత



(మొదటి పేజీ తరువాయి)

కాలుష్యంతోపాటు ప్రమాదాలు ఈ మధ్య కాలంలో ఎక్కువవుతున్నాయి. వీటి నివారణకు ఓ మార్గం చూపాలి. 974 కిలోమీటర్ల కోస్టల్ కారిడార్ ఉంది. దానిని అభివృద్ధి చేయాలి. పర్యావరణ సమతౌల్యం దెబ్బ తినకుండా పరిశ్రమల ఏర్పాటు కావాలి. భవిష్యత్ తరాల కోసం.. మనమంతా ఇప్పటి నుంచే ఆలోచన చేయాలి. జల, వాయు కాలుష్యాలను నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. వేగవంతమైన అభివృద్ధి కోసం ప్రభుత్వం తపిస్తున్న సమయంలో కాలుష్య రహిత పరిశ్రమలు, వాటి విధివిధానాల రూపకల్పనకు నిపుణులు, మేధావులు విలువైన సూచనలు అందించాలి. వారి సూచనలు సమాజానికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయి. పర్యావరణం మేలు గురించి ఎన్జీవోలు చేస్తున్న కృషి అభినందనీయం. వారి సేవలను కాలుష్య నియంత్రణ మండలి ఉపయోగించుకుంటుంది. ఈ వర్కుషాపు ద్వారా పరిశ్రమల ఏర్పాటు, పర్యావరణ పరిరక్షణ రెండు అంశాలపై వేసే అడుగులపై అందరికీ స్పష్టత వస్తుంది. ఈ ఐదేళ్ల కాలంలో ఎంతవరకు కాలుష్యాన్ని నియంత్రించాలనే అంశంపై ఆలోచన చేస్తున్నాం. పర్యావరణ పరిరక్షణకు అందరూ సమష్టిగా పని చేయాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పి.కృష్ణయ్య, ఏపీఐఐసీ డైరెక్టర్ చెరుకూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ దేవి అవతారాన్ని దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్




**విజయవాడ, అక్టోబరు 9 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ మూల నక్షత్రం పర్వదిన రోజున ఇంద్రకీలాద్రిపై కొలువైన సరస్వతీ దేవి అలంకారంలో ఉన్న జగన్మాతను తన కుమార్తె ఆద్య తో కలిసి బుధవారం దర్శించుకున్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, కార్యనిర్వహణాధికారి కెఎస్ రామరావులు ఆలయ అధికారులు, వేద పండితులు శాస్త్రోక్తంగా మేళ తాళాలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాధ్ లతో కలిసి దేవాదాయ శాఖ అధికారులు అమ్మవారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం పండితులు వేదాశీర్వచనం అందజేశారు

# వైద్య రంగానికి సాయం అందించేందుకు నీతి అయోగ్ సానుకూల స్పందన

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధికి కేంద్రం సాయంపై కూడా మంత్రి చర్చించారు. అవిభక్త అనంతపురం జిల్లాలో స్థానిక పరిస్థితుల దృష్ట్యా మరికొన్ని అదనపు బ్లాకులను యాస్పిరేషన్ బ్లాకులుగా గుర్తించాలని మంత్రి నీతి అయోగ్ ను కోరారు. గంట సేపు సాగిన ఈ చర్చల సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ నీతి అయోగ్ సభ్యులు డాక్టర్ వినోద్ పాల్ ను రాష్ట్ర పర్యటనకు ఆహ్వానించగా, అందుకు ఆయన అంగీకరించారు. జాతీయ జల్ జీవన్ మిషన్ అమలును అవిభక్త అనంతపురం జిల్లాలోని సాగు నీటి పారుదల పథకాల అమలుతో అనుసంధానం చేసి సాగునీటి సమస్య పరిష్కారినికి దోహదం చేయాలని మంత్రి కోరగా, ఈ విషయాన్ని సంబంధిత అధికారులతో చర్చిస్తామని నీతి అయోగ్ సభ్యులు హామీ ఇచ్చారు. రాయలసీమ ప్రాంతంలో ఎంతో ప్రాచుర్యం పొందిన కడప జిల్లాలోని శ్రీ కాశీనాయన ఆశ్రమం మరియు లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి అటవీ శాఖా పరంగా ఎదు-రవుతున్న సమస్యల్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ కేంద్ర అటవీ మరియు పర్యావరణ శాఖా మంత్రి భూపేంద్ర యాదవ్తో చర్చించి సమస్యలను పరిష్కరించాల్సిందిగా కోరారు. అటవీ పరిరక్షణ అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని ఈ క్షేత్ర నిర్వాహకులు అటవీ భూమి అవసరాలను మొదట ఆశించిన దానికంటే భారీగా తగ్గించి దాదాపు 6 హెక్టార్ల అటవీ భూమి అవసరమవుతుందని ప్రతిపాదనల్ని పంపారని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. దీనిని స్వాగతిస్తూ స్థానిక పర్యావరణ పరిస్థితులకు ఎటువంటి ఆటంకం కలగకుండా మధ్యే మార్గంగా పరిష్కారాన్ని కనుగొనగడానికి తమ శాఖ దోహదపడుతుందని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మవరం శాసన సభ నియోగకవర్గంలో మైనారిటీ ముస్లింల అభివృద్ధికి సాయం అందించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ కేంద్ర మైనారిటీల సంక్షేమ శాఖా మంత్రి జార్జ్ కురియన్‌ను బుధవారం నాడు కోరారు. ముస్లిం మైనారిటీల ప్రయోజనం కోసం సద్భావనా భవన్‌లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, పశు పాలన, మత్స్యకారులకు కేంద్రం సాయం అందిస్తుంది. ఆయా విషయాలకు సంబంధించి ధర్మవరంతో పాటు ఇతర సమీప ప్రాంతాల మైనారిటీల ప్రయోజనం కోసం తగు కేంద్ర సాయాన్ని అందించాలని మంత్రి కేంద్రాన్ని కోరారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదలను పరిశీలించి తగు సాయాన్ని అందించాలని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. క్షేత్ర స్థాయి పరిశీలకు రాష్ట్రానికి రావాల్సిందిగా మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరగా, కేంద్రమంత్రి అంగీకరించారు.

# అమ్మ అనుగ్రహంతో... అమరావతి, పోలవరం పూర్తి చేస్తాం

- నవరాత్రి ఉత్సవాలపై 92% భక్తుల సంతృప్తి
- సామాన్య భక్తులకే తొలి ప్రాధాన్యం

**విజయవాడ, అక్టోబరు 9 (వార్తాప్రభ) :** తమపై ఎంతో నమ్మకంతో గెలిపించిన రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అయిన అమరావతి, పోలవరం నిర్మాణాలు అమ్మ అనుగ్రహంతో నిర్దేశిత సమయంలో పూర్తి చేస్తామని జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. మూల నక్షత్ర పర్వదినమైన బుధవారం సరస్వతీ దేవి అవతారంలో కొలువుతీరిన జగన్మాతను సతీ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి కె. ఎస్. రామారావు, దేవాలయ అధికారులు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. దర్శనానంతరం తీర్థ, ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం బహుకరించారు. అనంతరం మీడియా పాయింట్లో మాట్లాడుతూ కూటమిపై నమ్మకంతో గెలిపించిన ప్రజల ఆకాంక్షలను సంపూర్ణంగా నెరవేర్చేందుకు ప్రభుత్వానికి జగన్మాత అనుగ్రహం ఉండాలని కోరుకున్నానన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188